జనం రిపోర్టర్ ప్రజా శ్రేయస్సే మా ధ్యేయం

# జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను
జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న
జనం రిపోర్టర్
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.
అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు
సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 104 అసోసియేట్ ఎడిటర్ : మార్పు సాయి కుమార్ పేజీలు : 8, వెల రూ. 5, మంగళవారం - 23 - జూలై - 2024

Publisher from Srikakulam: circulated at vijayanagaram Visakhapatnam East Godavari West Godavari Krishna gunturu Prakasam Kurnool Nellore Chittoor Kadapa ananthapuram Hyderabad


## తిరుమలకు పోటెత్తిన భక్తులు..

### సర్వ దర్శనానికి 18 గంటల సమయం



- ఉచిత సర్వ దర్శనానికి 30 కంపార్ట్ మెంట్లలో వేచి ఉన్న భక్తులు
- రూ.300 ప్రత్యేక దర్శనానికి 4 గంటల సమయం
- నిన్న (ఆదివారం) 75,963 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

తిరుపతి, తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఉచిత సర్వ దర్శనానికి 30 కంపార్ట్ మెంట్లలో వేచి ఉన్న భక్తులు ఉచిత సర్వదర్శనానికి 18 గంటల సమయం కాగా, రూ.300 ప్రత్యేక దర్శనానికి 4 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పేర్కొంది. మరోవైపు.. టైమ్ స్లాట్ ఎస్ఎస్ఈ దర్శనం కోసం 10 కంపార్ట్మెంట్లలో భక్తులు వేచి ఉండగా..5 గంటల సమయం పడుతోంది. ఇక.. నిన్న (ఆదివారం) 75,963 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అందులో 25,956 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారి హుండీ ఆదాయం 3.99 కోట్లుగా లెక్క తేలింది.

## ఎన్డీఏ శాసనసభాపక్ష సమావేశంలో

# ఇసుకపై కీలక చర్చ..

- ఎన్డీయేలోని ఎమ్మెల్యేలు, మంత్రులు ఎవ్వరూ కూడా రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావద్దని చెప్పారు.
- రాష్ట్రంలో ఇక నుంచి ఏ ఎమ్మెల్యే, మంత్రి కూడా ఇసుక విషయంలో కలగజేసుకోవద్దని తేల్చి చెప్పారు.
- వైసీపీ హయాంలో ఇష్టారీతిగా ఇసుక రీచ్‌లు కట్టబెట్టారని, ఇష్టం వచ్చినట్లు రవాణా చేసి సొమ్ము చేసుకున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.
- రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ వర్తించేలా చూసి వారిని కష్టకాలంలో ఆదుకోవాలని కోరారు.
- ఎమ్మెల్యే చేసిన సూచనలను పరిశీలించి రైతులను ఆదుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.




అమరావతి: ఇవాళ (సోమవారం) ఏపీ అసెంబ్లీ సమావేశాల అనంతరం ముఖ్య మంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఎన్డీఏ

మిగతా..2లో

## భద్రాచలం వద్ద పెరిగిన నీటి మట్టం..



- భారీగా వరద వస్తుండటంతో రెండో ప్రమాద హెచ్చరిక జారీ అయింది.
- భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 48 అడుగులకు చేరింది
- భద్రాచలం వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తున్నది.
- ఎగువన ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో నది ఉగ్రరూపం దాల్చింది.

భద్రాచలం వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తున్నది. ఎగువ నుంచి భారీగా వరద వస్తుండటంతో రెండో ప్రమాద హెచ్చరిక జారీ అయింది. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 48 అడుగులకు చేరింది.

# భయాలతో చంద్రబాబు పరిపాలన : వైఎస్ జగన్

- సీఎం చంద్రబాబు విలవిలలాడిపోతున్నాడని మండిపడ్డారు.
- భయాన్ని పోగొట్టుకోవడానికి ప్రజల్లో భయాన్ని ని సృష్టిస్తున్నారని దుయ్యబట్టారు.
- రాష్ట్రంలో అరాచక పాలనపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని..
- 'కేవలం 50 రోజుల్లోనే ఈ ప్రభుత్వం అన్నింటా వైఫల్యం చెందింది.
- రాష్ట్రంలో అరాచకాలను ప్రోత్సహించడం ద్వారా భయానక పరిస్థితి తీసుకొస్తున్నారని విమర్శలు




అమరావతి: కూటమి ప్రభుత్వ పాలనపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమె భయంతో సీఎం చంద్రబాబు విలవిలలాడిపోతున్నాడని మండిపడ్డారు. ఆ భయాన్ని పోగొట్టుకోవడానికి ప్రజల్లో భయాన్ని ని సృష్టిస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో అరాచక పాలనపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని.. అందుకే ప్రభుత్వం వేసే ప్రతి అడుగులోనూ భయం కనబడుతోంద దృష్టిని మళ్లించే రాష్ట్రంలో అరాచకాలను ప్రోత్సహించడం ద్వారా భయానక పరిస్థితి తీసుకొస్తున్నారని విమర్శలు గుప్పించా ఎక్కువ రోజులు ఉండేదని చెప్పారు.

## హారిక భౌతికకాయం తరలింపులో ఇబ్బందులు.. స్పందించిన మంత్రి లోకేశ్



**అమెరికాలో రోడ్డుప్రమాదంలో తెనాలికి చెందిన పశువైద్యురాలు హారిక మృతి పట్ల ఏపీ మంత్రి**

**అనంతరం అమెరికాలో పశువైద్య విభాగంలో ఎంఎస్ చేసి ఇక్కడి పాడి రైతులకు మెరుగైన సేవలు అందించాలన్న ఆలోచన**

అమరావతి: అమెరికాలో రోడ్డుప్రమాదంలో తెనాలికి చెందిన పశువైద్యురాలు హారిక మృతి పట్ల ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# ఈ నెల 26 వరకూ ఏపీ అసెంబ్లీ సమావేశాలు.!!

## బీఏసీ సమావేశంలో కీలక నిర్ణయం..




ఈ నెల 26 వరకూ ఏపీ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనున్నట్లు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు.ఈ మేరకు సోమవారం బీఏసీ సమావేశంలో నిర్ణయించారు. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై స్పీకర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి టీడీపీ తరపున సీఎం చంద్రబాబు మంత్రి పయ్యావుల కేశవ్,జనసేన తరపున మంత్రి నాదెండ్ల మనోహర్,బీజేపీ తరపున ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు హాజరయ్యారు.వైసీపీ నేతలు మాత్రం గైర్హాజరయ్యారు.గవర్నర్ ప్రసంగంపై మంగళవారం చర్చ జరగనుండగా వైసీపీ హయాంలో తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తూ ఉప సంహరణ బిల్లును ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టనుంది.అనంతరం గత ప్రభుత్వం హయాంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు,ఎక్సైజ్ విధానం,రాష్ట్ర అప్పులు – ఆర్థిక స్థితికి సంబంధించి శ్వేతపత్రాలు విడుదల చేయనుంది.వీటిపై సభలో చర్చ జరిగే అవకాశం ఉంది.

### నలుగురు ప్యానెల్ స్పీకర్లు

నలుగురు ప్యానెల్ స్పీకర్లను పెట్టుకోవాలని సీఎం చంద్రబాబు సూచించినట్లు స్పీకర్ తెలిపారు.బీఏసీ సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు,ఆరోగ్య వర్సిటీ పేరు మార్పు బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు.వీటితో పాటు కొన్ని శ్వేతపత్రాలు సైతం ప్రవేశ పెట్టనుందని వెల్లడించారు.ఎమ్మెల్యే,ఎమ్మెల్సీల భవనాలు 80 శాతం పూర్తయ్యాయని అవి 9 నెలల్లో అందు బాటులోకి వస్తాయని తెలిపారు.

## రాగల మూడు రోజులపాటు వర్షాలు



తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో మోస్తరు వర్షాలు

పగటివేళ ముసురు వాన కురుస్తుండగా.. రాత్రిళ్లు వాన దంచికొడుతోంది.

అల్పపీడనం మీదుగా వెళ్తూ.. తూర్పు- మధ్య బంగాళాఖాతం


హైదరాబాద్: రాగల మూడు రోజులపాటు తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో మిగతా..2లో

## కేంద్రం శుభవార్త.. పోలవరంపై కీలక ముందడుగు




న్యూ ఢిల్లీ/అమరావతి: ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం విషయంలో కీలక ముందడుగు పడింది. పోలవరం ప్రాజెక్ట్ మొదటి దశ నిర్మాణానికి రూ.12 వేల కోట్ల ప్రతిపాదనలకు కేంద్రం అంగీకారం తెలిపింది. కేంద్ర కేబినెట్ ఆమోదంతో ప్రతిపాదనలకు కార్యరూపం దాల్చింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డు ఓ ప్రకటనలో తెలిపింది. ఈ పరిణామంతో శరవేగంగా పనులు జరగనున్నాయి. కూటమి సర్కార్‌కు ఇదొక తియ్యటి కబురే అని చెప్పుకోవచ్చు. ఈ ప్రకటన తర్వాత.. ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని మోదీ సహకారంతో పోలవరం సవాళ్ళను అధిగమిస్తూ ముందుకు వెళతామన్నారు. పోలవరానికి రావాల్సిన రూ. 12,157 వేల కోట్లు త్వరగా ఇవ్వాలని కోరినట్లు వెల్లడించారు. ఇందులో 8 వేల కోట్ల రూపాయిలు పునరావసానికి ఖర్చు చేయాల్సి ఉందని చెప్పారు.

## నిర్మలమ్మ బడ్జెట్ విశేషాలు



**ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో 2024-25 బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు.**

**ఈ బడ్జెట్‌పై రాష్ట్రాలు చాలా ఆశలు పెట్టుకున్నాయి.**

**ఆర్థిక శాఖ కార్యాలయం నుంచి రాష్ట్రపతి భవన్‌కు నిర్మలా సీతారామన్ బయల్దేరి వెళ్లనున్నారు.**

**అనంతరం ప్రధాని మోడీతో నిర్మలమ్మ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు.**

మరికొన్ని గంటల్లో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో 2024-25 బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు.

## 26న కార్గిలు ప్రధాని మోదీ..

### భారత విజయ రజితోత్సవాలకు హాజరు



- జూలై 25న అధా జరిగే ఈ ఉత్సవాలలో ప్రధాని మోదీ పాల్గొనసున్నారు.
- పాకిస్తాన్తో 1999లో జరిగిన యుద్ధంలో భారత్ విజయం సాధించింది.
- భారత విజయ రజితోత్సవాల సందర్భంగా కార్గిల్ జిల్లాలోని ద్రాస్లో జూలై 24 నుంచి 26 వరకు ఘనంగా వేడుకలు
- జూలై 26 ఉదయం ద్రాస్ బ్రిగేడ్ హెలిప్యాడ్లో ప్రధాని దిగుతారని,

# ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి బిజీ బిజీ

ఢిల్లీ పర్యటనలో పొలిటికల్ అంశాలతో పాటు, రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సీఎం ఫోకస్

కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీని కలిశారు

సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో బిజిబిజీగా గడుపుతున్నారు.

రైతు కృతజ్ఞత సభను నిర్వహించే అంశాలను హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లనున్నారు.

నామినేటెడ్ పదవులు, కేబినెట్ విస్తరణ, వరంగల్ సభ గురించి ప్రియాంకతో నేతలు చర్చించినట్లు తెలుస్తున్నది.




సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో బిజిబిజీగా గడుపుతున్నారు. కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీని కలిశారు . సీఎం రేవంత్ తో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపదాస్ మున్షీ ఉన్నారు. నామినేటెడ్ పదవులు, కేబినెట్ విస్తరణ, వరంగల్ సభ గురించి ప్రియాంకతో నేతలు చర్చించినట్లు తెలుస్తున్నది. కాంగ్రెస్ చీఫ్? మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి భేటికానున్నట్లు తెలిసింది.

## భద్రాచలం వద్ద పెరిగిన నీటి మట్టం..

(మొదటి పేజీ తరువాయి..)

ఈ నేపథ్యంలో అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు. ఆదివారం రాత్రి భద్రాచలం వద్ద గోదావరి ప్రవాహం 44 అడుగులు దాటడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీచేసిన విషయం తెలిసిందే. సోమవారం ఉదయం 46 అడుగుల వద్ద ప్రవహించింది. మధ్యాహ్నం 2 గంటల సమయానికి 48 అడుగులు చేరడంతో రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. అయితే ఎగువన ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో నది ఉగ్రరూపం దాల్చింది. సాయంత్రం నాటికి నదీ ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉన్నదని అధికారులు వెల్లడించారు. అదేవిధంగా ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం రామన్నగూడెం పుష్కర ఘాట్ వద్ద గోదారమ్మ మొదటి ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహిస్తున్నది. మొదటి ప్రమాద హెచ్చరిక 14.830 మీటర్లు కాగా, ప్రస్తుతం 15.130 మీటర్లు వుంది. ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రతగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. భద్రాద్రి జిల్లాలో ఉన్న రెండు ప్రాజెక్టులకు వరద నీరు చేరింది. కిన్నెరసానిలో 16 వేల క్యూసెక్కుల నీటిని బయటకు వదిలిపెట్టారు. 407 అడుగుల నీటి సామర్థ్యానికి గాను ప్రస్తుతం 403.30 అడుగులు నీటిమట్టం ఉంది. సాయంత్రానికి ఆరు గేట్లు ఎత్తివేశారు. చర్ల మండలం తాలిపేరు ప్రాజెక్టులో మొత్తం 25 గేట్లను ఎత్తి 92,121 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. గోదావరి వరద ప్రభావం వల్ల అక్కడ ఈతవాగు పొంగడంతో గుంపల్లి చర్ల గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం కలిగింది. పర్ణశాలలో సీతవాగు పొంగి ప్రవహిస్తోంది. దుమ్ముగూడెం మండలంలో గుబ్బలమంగి ప్రాజెక్టులో భారీగా వరదనీరు చేరడంతో సున్నంబట్టి, కాశీనగరం గ్రామాలు జలదిగ్బంధంలో ఉన్నాయి. దీంతో అధికారులు అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు.

## హారిక భౌతికకాయం తరలింపులో ఇబ్బందులు.. స్పందించిన మంత్రి లోకేశ్

(మొదటి పేజీ తరువాయి..)

హారిక భౌతికకాయాన్ని స్వస్థలానికి తీసుకొచ్చేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, సాయం చేయాలని తెదేపా సామాజిక మాధ్యమం కార్యకర్త స్వాతిరెడ్డి 'ఎక్స్' వేదికగా మంత్రి లోకేశ్‌ను కోరారు. ఆ పోస్టుకు స్పందించిన మంత్రి.. హారిక కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆమె భౌతికకాయం త్వరగా స్వస్థలానికి తెప్పించేలా ఎన్నారై తెదేపా విభాగం కృషి చేస్తోందని వెల్లడించారు. గుంటూరు జిల్లా తెనాలి పట్టణం ఐతానగర్‌లో ఉంటున్న దేవాదాయశాఖ ఉద్యోగి జెట్టి శ్రీనివాసరావు, నాగమణి దంపతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమార్తె హారిక (24) గతేడాది పశువైద్యురాలిగా పట్టా అందుకున్నారు. అనంతరం అమెరికాలో పశువైద్య విభాగంలో ఎంఎస్ చేసి ఇక్కడి పాడి రైతులకు మెరుగైన సేవలు అందించాలన్న ఆలోచనతో గత ఆగస్టులో అక్కడకు వెళ్లారు. రోజు మాదిరిగానే భారత కాలమానం ప్రకారం ఆదివారం ఉదయం ఆమె తన విధులు ముగించుకుని తోటివారితో కలిసి కారులో ఇంటికి బయల్దేరారు. వీరి వాహనం వెళుతున్న ప్రధాన దారిలో ద్విచక్ర వాహనదారు ఒక్క సారిగా కిందపడటంతో కారును వెంటనే నిలిపేశారు. దాంతో వెనుక నుంచి ఒకదాని వెంట మరొకటి మొత్తం మూడు వాహనాలు హారిక కారును ఢీకొన్నాయి. ప్రమాదంలో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. మిగిలిన వారికి గాయాలయ్యాయి.

## ఎన్డీఏ శాసనసభాపక్ష సమావేశంలో ఇసుకపై కీలక చర్చ..

(మొదటి పేజీ తరువాయి..)

శాసనసభాపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహా మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐదు రోజులపాటు జరిగే అసెంబ్లీ సమావేశాల్లో వ్యవహరించాల్సిన తీరుపై ముఖ్యమంత్రి వారికి దిశానిర్దేశం చేశారు. అలాగే ఎన్డీయేలోని ఎమ్మెల్యేలు, మంత్రులు ఎవ్వరూ కూడా రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావద్దని చెప్పారు. వైసీపీ హయాంలో ఇష్టారీతిగా ఇసుక రీచ్‌లు కట్టబెట్టారని, ఇష్టం వచ్చినట్లు రవాణా చేసి సొమ్ము చేసుకున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో ఇక నుంచి ఏ ఎమ్మెల్యే, మంత్రి కూడా ఇసుక విషయంలో కలగజేసుకోవద్దని తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా పలువురు ఎమ్మెల్యేలు ఇసుక విషయంలో ప్రజా సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఇసుక రవాణ, లోడింగ్ ధరలు కొంత మేర ఇబ్బందిగా ఉన్నాయని ముఖ్యమంత్రికి గోదావరి జిల్లాల ఎమ్మెల్యేలు తెలిపారు. పక్క జిల్లాల నుంచి తెచ్చుకోవాలంటే ఇబ్బందులు వస్తున్నాయని వివరించారు. ప్రస్తుతం స్టాక్ పాయింట్లల్లో ఉన్న ఇసుక మాత్రమే సరఫరా చేస్తున్నామని, రీచ్‌ల నుంచి తెచ్చుకుంటే సమస్య పరిష్కారం అవుతుందని చంద్రబాబు వారికి తెలిపారు. అలాగే పంట వేసిన నెల రోజుల్లో నష్టం వాటిల్లితే తక్కువ మొత్తంలో పరిహారం ఇస్తున్నట్లు చంద్రాబాబుకి జనసేన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ తెలిపారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ వర్తించేలా చూసి వారిని కష్టకాలంలో ఆదుకోవాలని కోరారు. తాజాగా బంగాళాఖాతంలో అల్పపీడనంతో మూడ్రోజులపాటు కురిసిన వర్షాలకు పంటలు నీట మునిగాయని చెప్పుకొచ్చారు. ఎమ్మెల్యే చేసిన సూచనలను పరిశీలించి రైతులను ఆదుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఢిల్లీ నుంచి ఎక్కువగా నిధులు రాబట్టే ప్రయత్నం చేస్తున్నామని, అది ఫలిస్తే కొంత మేర ఇబ్బందులు పరిష్కరించే అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్డీఏ శాసన సభా పక్ష సమావేశంలో వెల్లడించారు.

## రాగల మూడు రోజులపాటు వర్షాలు

(మొదటి పేజీ తరువాయి..)



మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆయా జిల్లాల్లో వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న అల్పపీడనం సోమవారం బలహీనపడి తూర్పు మధ్యప్రదేశ్, పరిసర ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలో కేంద్రీకృతమైంది. దీని అనుబంధ ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 7.6కి.మీ ఎత్తు వరకు విస్తరించి, ఎత్తుకు వెళ్తున్న కొద్దీ ఆగ్నేయం వైపు వంగి ఉంది. రుతుపవన ద్రోణి ఇవాళ జైసల్మేర్, అజ్మీర్, గుణ, తూర్పు మధ్యప్రదేశ్ పరిసర ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలో కేంద్రీకృతమై అల్పపీడనం మీదుగా వెళ్తూ.. తూర్పు-మధ్య బంగాళాఖాతం వరకు సగటున సముద్రమట్టానికి 1.5 కి.మీ ఎత్తులో కొనసాగుతోంది. మరోవైపు తెలంగాణలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జనజీవనం స్తంభించిపోయింది. పగటివేళ ముసురు వాన కురుస్తుండగా.. రాత్రిళ్లు వాన దంచికొడుతోంది. హైదరాబాద్ నగరంతోపాటు జిల్లాలు తడిసిముద్దయ్యాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలు జిల్లాల్లో అనేక గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు గోదావరిలో నీటి మట్టం క్రమంగా పెరుగుతోంది. సోమవారం భద్రాచలం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. అప్రమత్తమైన అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించారు.

## ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి బిజీ బిజీ

(మొదటి పేజీ తరువాయి..)

ఈ నెలాఖరులో వరంగల్ లో రైతు కృతజ్ఞత సభను నిర్వహించే అంశాలను హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లనున్నారు. ఈ సభకు రాహుల్ గాంధీని ఆహ్వానించనున్నట్లు ఇప్పటికే సీఎం రేవంత్? ?రెడ్డి ప్రకటించినందున.. ఢిల్లీ పర్యటనలో రాహుల్? ?ను కలిసి ఆహ్వానించనున్నారు.

కేంద్ర మంత్రులను కలుస్తూ..

ఢిల్లీ పర్యటనలో పొలిటికల్ అంశాలతో పాటు, రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సీఎం ఫోకస్ చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆయన పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అయ్యారు. కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్ దీప్ సింగ్ పూరీని కలిశారు. రాష్ట్రంలో రూ.500కే గ్యాస్ సిలిండర్ సరఫరా చేసే పథకంలో వినియోగదారులకు ఇచ్చే రాయితీని ముందుగానే ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు చెల్లించే అవకాశాన్ని కల్పించాలని సీఎం కేంద్ర మంత్రిని కోరారు. ఇతర శాఖల మంత్రులను కూడా సీఎం కలిసే అవకాశం ఉంది..

## నిర్మలమ్మ బడ్జెట్ విశేషాలు

(మొదటి పేజీ తరువాయి..)

ఇందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇక సామవారం నుంచి బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సమావేశాలు ఆగస్టు 12 వరకు జరగనున్నాయి. ఇదిలా ఉంటే మంగళవారం మోడీ 3.0 సర్కార్ ఏర్పడిన తర్వాత తొలి బడ్జెట్‌ను ప్రవేశపెడుతోంది. ఈ బడ్జెట్‌పై రాష్ట్రాలు చాలా ఆశలు పెట్టుకున్నాయి. ఇక మిత్రపక్షాల రాష్ట్రాలైతే మరిన్ని ఆశలు పెట్టుకున్నాయి. కోట్లాది కళ్లన్నీ నిర్మలమ్మ బడ్జెట్‌పై ఫోకస్ అయి ఉన్నాయి. ఎలాంటి విశేషాలు ఉంటాయో మరికొన్ని గంటలు ఆగాల్సిందే.

నిర్మలా సీతారామన్ షెడ్యూల్ ఇదే..

మంగళవారం ఉదయం 9 గంటలకు ఆర్థిక శాఖ కార్యాలయం నుంచి రాష్ట్రపతి భవన్‌కు నిర్మలా సీతారామన్ బయల్దేరి వెళ్లనున్నారు. ఉదయం 9.30 గంటలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశం కానున్నారు. అనంతరం ఉదయం 10 గంటలకు పార్లమెంట్‌కు చేరుకోనున్నారు. ఇక ఉదయం 10.15 గంటలకు కేంద్ర కేబినెట్ సమావేశం కానుంది. కేంద్ర మంత్రివర్గ సమావేశం అనంతరం ప్రధాని మోడీతో నిర్మలమ్మ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ఈ భేటీ అనంతరం ఉదయం 11 గంటలకు లోకసభలో నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం ప్రారంభించనున్నారు. ఇక మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర ఆర్థిక మంత్రి మీడియా సమావేశం నిర్వహించనున్నారు.

# ఈ నెల 26 వరకూ ఏపీ అసెంబ్లీ సమావేశాలు.!!

(మొదటి పేజీ తరువాయి..)



వచ్చే సమావేశాల్లోపు కొత్త ఎమ్మెల్యేలకు శిక్షణ ఇస్తామని అన్నారు.గత అసెంబ్లీ సమావేశాల వరకూ గవర్నర్ను అసెంబ్లీకి చుట్టూ తిప్పి వెనుక నుంచి తీసుకొచ్చేవారని ఈ సమావేశాలకు గవర్నర్ను రాచమార్గంలో ముందువైపు నుంచి తీసుకొచ్చినట్లు చెప్పారు.అసెంబ్లీకి రాచమార్గం ఉండాలనే గోడ కూల్చి గేట్ - 2 తలుపులు తీశామని వెల్లడించారు.

గవర్నర్ ప్రసంగం

ఏపీ అసెంబ్లీ సమావేశాల తొలి రోజు గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు.ఏపీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని అన్నారు.సీఎం చంద్రబాబు విజనరీ నాయకుడని అభివృద్ధి,రాజధాని నిర్మాణానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు.గత ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధిని పట్టించుకోలేదు.రాష్ట్ర మూలధన వ్యయం 60 శాతం మేరకు తగ్గింది.జల వనరులు,రవాణా,రోడ్లు,భవనాలు వంటి శాఖలను నిధుల కొరత వెంటాడుతోంది.అమరావతి రాజధాని ప్రాంతం పూర్తిగా నాశనమైంది.విధ్వంసకర నిర్ణయాలు,వాటి పర్యవసానాలను పట్టించుకోకపోవడం యువతలో,ఉద్యోగార్థులలో అశాంతికి దారి తీసింది.వైసీపీ అధికారంలోకి వచ్చాక అన్ని రంగాలు నష్టాలు చవిచూశాయి.ఎన్నికల ప్రక్రియలో చురుగ్గా పాల్గొన్న ప్రజలు మార్పు కావాలని ఆకాంక్షించారు.ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే బాధ్యత సభ్యులపై ఉంది.ఉన్న అవకాశాలను వినియోగించుకొని ప్రజలకు న్యాయం చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే ప్రభుత్వం ముందు ఉన్న కర్తవ్యం' అని గవర్నర్ పేర్కొన్నారు.కాగా,అసెంబ్లీ సమావేశాలకు వైసీపీ అధినేత జగన్ సహా ఆ పార్టీ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు నల్ల కండువాలు ధరించి హాజరయ్యారు.ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు.ఈ క్రమంలో పోలీసులు వారిని అడ్డుకోగా జగన్ వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం నల్ల కండువాలతోనే అసెంబ్లీకి హాజరయ్యారు.అనంతరం గవర్నర్ ప్రసంగం సందర్భంగా నిరసనలు తెలిపారు.రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని నిరసిస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు.

# వైఎస్ జగన్‌కు గట్టిగానే ఇచ్చిపడేసిన పవన్ కల్యాణ్!

వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇవాళ అసెంబ్లీ సమాశాలకు ముందు.. సమావేశాల్లో చేసిన రచ్చ అంతా ఇంతా కాదు..! ఆయన యాక్షన్, ఓవరాక్షన్ చూసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర స్థాయిలో స్పందించారు. సోమవారం నాడు అసెంబ్లీ సమావేశాల తర్వాత ఎన్డీఏ శాసనసభ పక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా.. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకూ వైసీపీ నేతలు, అధినేత చేస్తున్న అన్ని విషయాలను ప్రస్తావించి మరీ గట్టిగానే ఇచ్చిపడేశారు పవన్. శాంతి భద్రతలపై వైసీపీ చేస్తున్న ఓవరాక్షన్ మొదలుకుని నిన్న మొన్నటి వినుకొండ హత్య వరకూ అన్నింటిపైనా ఒకే ఒక్క సమావేశంతో సమాధానమిచ్చేశారు సేనాని.

తత్వం బోధ పడలేదా..?

ఎన్నికల ఫలితాలు మొదలుకుని ఇప్పటి వరకూ జగన్ చర్యలు, ఆయన తీరును పవన్ కల్యాణ్ తీవ్రంగా తప్పుబట్టారు. అధికారం పోయినా.. కనీసం ప్రతిపక్ష హోదా దక్కించుకోలేకపోయినా కూడా వైఎస్ జగన్‌కు ఇంకా తత్వం బోధ పడలేదా..? అంటూ మండిపడ్డారు. నెల రోజుల్లోనే ప్రభుత్వంపై విమర్శలు చేయడమేంటి..? ఇది ఎంతవరకు సబబు..? అని జగన్‌ను పవన్ ప్రశ్నించారు. అంతేకాదు.. ఏపీలో జరుగుతున్న దాడులు, వినుకొండ హత్యను కూడా పరోక్షంగా ప్రస్తావించిన డిప్యూటీ సీఎం.. గ్రూపు తగాదాకు రాజకీయ రంగు పులిమి అవాస్తవాలు చెబుతూ కుట్రలకు తెరలేపుతున్నారని కన్నెర్రజేశారు.

రెచ్చగొట్టడమేంటి..?




అసెంబ్లీ సమావేశాలకు వస్తూ వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన చేపట్టిన సంగతి తెలిసిందే. ప్లకార్డులు పట్టుకుని, నల్ల కండువాలతో వస్తున్న వైసీపీ సభ్యులను పోలీసులు అడ్డుకోవడంతో వారిపైన వైఎస్ జగన్ ఇష్టమొచ్చినట్లు మాట్లాడి నానా యాగీ చేశారు. ఈ విషయాన్ని కూడా ప్రస్తావించిన పవన్.. సభలోకి వచ్చే ముందు పోలీసులతో గొడవేంటి..? పోనీ వచ్చిన తర్వాత అయినా సైలెంట్‌గా ఉన్నారా..? గవర్నర్ ప్రసంగానికి అడ్డు తగలమని ఎమ్మెల్యేలు రెచ్చకొట్టడమేంటి..? ఇదంతా అతని అహంకార ధోరణికి నిదర్శనమని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

వందకు వంద శాతం..!

వైఎస్ జగన్ ఇకనైనా మారాలని పరోక్షంగా పవన్ హెచ్చరించారు. ఎల్లకాలం అధికారంలో కొనసాగుతానని భ్రమ నుంచి బయటికి రావాలని.. ప్రజలు బయట పడేసినా జగన్ ఇంకా తానే సీఎం అనుకుంటున్నాడేమో? అంటూ సమావేశంలో పవన్ సెటైర్లేశారు..! ఈ సందర్భంగా.. శాంతి భద్రతల విషయంలో, రాష్ట్రాభివృద్ధి విషయంలో సీఎం చంద్రబాబు నాయుడు ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నా సరే తాను, జనసేన పార్టీ వందకు వంద శాతం సహకరిస్తుందని స్పష్టం చేశారు. ఇదే సమావేశంలో.. చేరికలు, కేంద్రం నుంచి నిధులు రాబట్టే విషయం తో పాటు చాలా విషయాలపై నిశితంగా చర్చించినట్లుగా తెలియవచ్చింది. మొత్తానికి చూస్తే.. ఇన్నాళ్లుగా వైసీపీ చేసిన యాక్షన్‌కు పవన్ గట్టిగానే రియాక్షన్ అయ్యారన్న మాట.

# అరెస్టయిన నేతల వర్చువల్ ప్రచారానికి సుప్రీం కోర్టు 'నో'!

ఢిల్లీ: అరెస్టయిన నేతలు ఎన్నికల సమయంలో వర్చువల్ విధానం ద్వారా ప్రచారంలో పాల్గొనేలా అనుమతించాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. దురుద్దేశంతో ఈ పిటిషన్ దాఖలు చేశారంటూ సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. అరెస్టయిన నేతలకు ఎన్నికల సమయంలో ప్రచారం చేసుకొనేందుకు అనుమతించాలంటూ గతంలో వేసిన ఓ పిటిషన్‌ను దిల్లీ హైకోర్టు ఇటీవల తప్పుబట్టింది. దీనిపై సానుకూల తీర్పు వెలువరిస్తే.. పరారీలో ఉన్న నేరస్థులు, గ్యాంగ్‌స్టర్లు రాజకీయ పార్టీలో ప్రాబల్యం పెంచుకునే ప్రమాదం ఉందని పేర్కొంది. ఇది ప్రాథమిక సూత్రాలకు విరుద్ధమని పేర్కొంటూ ఆ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.

**'రోజుకు 14 గంటల పని'.. ఐటీ పరిశ్రమలే ఒత్తిడి తెస్తున్నాయ్: కర్ణాటక మంత్రి**

దీన్ని సవాల్ చేస్తూ.. అమర్‌జీత్ గుప్తా అనే న్యాయ విద్యార్థి సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశాడు. దీనిపై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. దురుద్దేశంతోనే ఈ పిటిషన్‌ను దాఖలు చేశారంటూ



పిటిషనర్‌పై మండిపడింది. ఇది ఒక రాజకీయ నేత (అరవింద్ కేజ్రీవాల్)ను కేంద్రంగా చేసుకొని ఉన్నట్లు ధర్మాసనం అభిప్రాయపడింది. దీనిపై సానుకూలంగా స్పందించలేమని పేర్కొంటూ ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది. హైకోర్టు ఆదేశాలను సమర్థించిన సుప్రీం ధర్మాసనం.. అందులో జోక్యం చేసుకోలేమని తేల్చి చెప్పింది.


## భయాలతో చంద్రబాబు పరిపాలన: వైఎస్ జగన్

(మొదటి పేజీ తరువాయి..)



ఈ మేరకు ఎక్స్లో వైఎస్ జగన్ స్పందిస్తూ.. 'కేవలం 50 రోజుల్లోనే ఈ ప్రభుత్వం అన్నింటా వైఫల్యం చెందింది. రాష్ట్రంలో శా క్షీణించాయి. ఈ అరాచకపాలన పట్ల ప్రజల్లో వ్యతిరేకత మొదలైంది. అందుకే ప్రభుత్వం వేసే ప్రతి అడుగులోనూ భయం కనబడు ఈ ప్రభుత్వం ఎంతగా భయపడుతోంది అంటే.. ఈ ఏడాది, అంటే 12 నెలల కాలానికి పూర్తిస్థాయి బడ్జెట్ కూడా ప్రవేశపెట్ట తొలిసారిగా ఒక రాష్ట్రం ఒక ఏడాదిలో 7 నెలలు ఓట్ ఆన్ ఎకౌంట్ మీదే నడుస్తోంది అంటే ప్రభుత్వానికి ఎంత భ అర్థమవుతుంది. ఎన్నికల ముందు ప్రజలను మోసం చేస్తూ, మభ్య పెడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయలేని కనిపిస్తోంది. అందుకే చంద్రబాబు ఎంతగా భయపడుతున్నాడంటే.. పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెడితే, ఆ హామీలు అమలు చేయ పడుతుందన్న "భయం"

## 26న కార్గిలు ప్రధాని మోదీ.. భారత విజయ రజితోత్సవాలకు హాజరు



పాకిస్తాన్తో 1999లో జరిగిన యుద్ధంలో భారత్ విజయం సాధించింది. దీనికి గుర్తుగా ఈ ఏడాది కార్గిల్ విజయ్ దివస్ 25వ వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నారు. జూలై 25న అధా జరిగే ఈ ఉత్సవాలలో ప్రధాని మోదీ పాల్గొనసున్నారు. తాజాగా ఆధాక్ లెఫ్టినెంట్ గవర్నర్, రిటైర్ట్ బ్రిగేడియర్ బీడీ మిశ్రా ప్రధాని పర్యటనకు సంబంధించి సాగుతున్న సన్నాహాలను పరిశీలించారు. భారత విజయ రజితోత్సవాల సందర్భంగా కార్గిల్ జిల్లాలోని డ్రాస్లో జూలై 24 నుంచి 26 వరకు ఘనంగా వేడుకలు నిర్వహించనున్నారు. ప్రధాని మోదీ జూలై 26న కార్గిల్ వార్ మెమోరియల్ను సందర్శిస్తారని, కార్గిల్ విజయ్ దివస్ 25వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించే వేడుకల్లో పాల్గొంటారని లెఫ్టినెంట్ గవర్నర్ తెలిపారు. డ్రాస్ హెలిప్యాడ్ వద్ద భద్రత, స్వాగతం, మోదీ కాన్వాయ్కు అవసరమైన ఏర్పాట్లు, స్మారక చిహ్నం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించే విధానం తదితర కార్యక్రమాల సన్నాహాలపై అధికారులతో లెఫ్టినెంట్ గవర్నర్ చర్చించినట్లు అధికార ప్రతినిధి తెలిపారు. జూలై 26 ఉదయం డ్రాస్ బ్రిగేడ్ హెలిప్యాడ్లో ప్రధాని దిగుతారని, ఆయనకు ఆర్మీ అధికారులు స్వాగతం పలుకుతారని మేజర్ జనరల్ మాలిక్ తెలిపారు. కార్గిల్ అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించే కార్యక్రమానికి ప్రధాని హాజరవుతారని, ఆ తర్వాత షహీద్ మార్గ్(వాల్ ఆఫ్ ఫేమ్)ను సందర్శిస్తారని ఆయన తెలిపారు.

# ప్రమాదంగా మారిన ఫ్లైఓవర్ రోడ్డు



వరంగల్ జూలై 22 జనం రిపోర్టర్ : వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం స్థానిక 32. వ డివిజన్ నుండి బట్టల బజార్ వైపునకు వెళ్లే ఫ్లై ఓవర్ బ్రిడ్జి పైన రోడ్డు గుంతల మయంగా మారింది దీనికి తోడు రాత్రుళ్ళు విద్యుత్తు లైట్లు వెలగడం లేదు దీంతో ప్రమాదాలు కూడా జరిగే అవకాశం ఉంది వర్షాకాలం అవడంతో వర్షపు నీరు ఫ్లైఓవర్ పై నిలుస్తుండడంతో రాత్రిళ్ళు ఫ్లైఓవర్ ప్రయాణించాలంటేనే వాహనదారులు బెంబేలెత్తుతున్నారు ఇకనైనా సంబంధిత అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి తగిన మరమ్మత్తులు చేయాలని నగరవాసులు కోరుకుంటున్నారు

# గోకవరం రోడ్డులో భారీ వర్షాల కారణంగా అతిపెద్ద వృక్షం నేల కూలింది..



కాకినాడ జిల్లా ,జగ్గంపేట,జూలై 22 జనం రిపోర్టర్ : కాకినాడ జిల్లా జగ్గంపేట శివారు గోకవరం రోడ్డులో గత ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల అతి పెద్ద వృక్షం నేల కూలింది. దీంతో రాకపోకలు పూర్తిస్థాయిలో స్తంభించడంతో.. పోలీసులు సహాయం చర్యలు చేపట్టారు.. జగ్గంపేట సీఐ ఎస్ లక్ష్మణరావు సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్ దారి మళ్ళించారు. అయితే రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టును తొలగించేందుకు తీవ్ర స్థాయిలో శ్రమించారు.. పోలీసులు ఫైర్ పంచాయితీ స్థానికుల సహకారంతో సీఐ లక్ష్మణరావు ఆధ్వర్యంలో రెండు జెసిబిలు, కటింగ్ మిషన్లతో చెట్టు కొమ్మలు మొదలు,మోడు భాగాలను తొలగించారు. గత ప్రభుత్వం ఐదేళ్లుగా కనీస రోడ్డు మరమత్తులు చేపట్టకపోవడంతో అదేవిధంగా పోలవరం కాలువ వంతెనపై పెద్ద పెద్ద రంధ్రాలు పడి మీరు నిలిచిపోయింది..దీంతో సీఐ తన సిబ్బందితో ఆ యొక్క రంధ్రాలను తాత్కాలిక మారమ్మతులు చేపట్టారు.సంబంధిత అధికారులతో మాట్లాడి పూర్తిస్థాయిలో బ్రిడ్జిపై మరమ్మతులు చేపడతానని తెలిపారు..అదేవిధంగా కాకినాడ రోడ్ లోని సీతా నగరం వద్ద ప్రమాద సూచిక బోర్డును చెట్టు పోదలు కమ్మేయడంతో కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, , పెద్దాపురం డిఎస్పీ లతా కుమారి ఆదేశాల మేరకు ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా జెసిబి తో రోడ్డుకు ఇరువైపులా ఉన్న తుప్పలను తొలగించడం జరిగిందన్నారు.

# జగ్గంపేట ఎన్టీఆర్ విగ్రహం వద్ద అన్న క్యాంటీన్ లో పేదలకు అన్నదానం

**-ఆగస్టు 15 నుండి అన్నా క్యాంటీన్లు పునరుద్ధరణ**

**-జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, క్లస్టర్ ఇంచార్జ్ బొల్లం రెడ్డి రామకృష్ణ**



కాకినాడ జిల్లా, జగ్గంపేట , జూలై 22 జనం రిపోర్టర్ : స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ కాంస్య విగ్రహం వద్ద ప్రతి సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ ఈ వారం గండేపల్లి మండలం గండేపల్లి గ్రామానికి చెందిన చాగంటి వెంకట గోపాలకృష్ణ మోహన్ అన్నా క్యాంటీన్ కి ఆర్థిక సహాయం అందించి పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట మండల పార్టీ అధ్యక్షులు మారిశెట్టి భద్రం ముఖ్యఅతిథిగా హాజరై బొల్లం రెడ్డి రామకృష్ణతో కలిసి మాట్లాడుతూ గత సంవత్సరం ఏడు నెలల కాలంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని దీనికి దాతలు ముందుకొచ్చి సహాయం అందిస్తున్నారని తెలియజేశారు. గత ప్రభుత్వంలో ఈ సైకో జగన్ రెడ్డి పేదల నోటి కాడ అన్నం లాగి అన్న క్యాంటీన్ రద్దు చేశారని మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆగస్టు 15 నుండి అన్నా క్యాంటీన్లు పూనః ప్రారంభించి ఐదు రూపాయలకే పేదలకు అన్నం అందించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బొల్లం రెడ్డి రామకృష్ణ, కొత్త కొండబాబు, బుర్రి సత్తిబాబు, వేములకొండ జోగారావు, బస్వా చినబాబు, చిటికెల కన్నబాబు, కంటిపూడి సూరిబాబు, యల్లమిల్లి సీఎం, రాయి సాయి, ఎండి కాజా, ప్రేమ స్వరూప్ బుజ్జి , నల్లమాటి ఆనంద్, ముక్క పాలు బాబు, మల్లు వలపు ఈశ్వరరావు, సాంబరపు వెంకటేశ్వరరావు, సుందరం, పుర్రె వీరబాబు, కొత్త నాగ పండు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండండి:సిఐ ఎన్ సన్యాసినాయుడు



రాజవొమ్మంగి, జూలై 22 జనం రిపోర్టర్ :అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ పరిధిలో గత నాలుగైదు రోజులుగా భారీ వర్షాలు ఎడతెరుపు లేకుండా కురుస్తున్న నేపథ్యంలో అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు రాజవొమ్మంగి మండలం పరిధిలో వర్షాలకు పొంగి ప్రవహిస్తున్న వాగులు వంకలు వద్ద సోమవారం రాజవొమ్మంగి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ సన్యాసినాయుడు,ఎస్ఐ వెంకయ్య ఆధ్వర్యంలో పోలీస్ పికెట్లు,దమ్ములకు కౌంటరీ స్టిక్కర్లు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా సిఐ ఎన్ సన్యాసినాయుడు మాట్లాడుతూ ఎడతెరుపు లేని వర్షాలకు తమ గ్రామ సమీపంలో ఉన్న వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తోన్నాయి వాగులు మీద కాలి నడకను వెళ్ళటం గాని,వాహనాల పై వెళ్లటం గాని చేయవద్దని తెలియజేశారు ప్రజలందరూ భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉంటూ సురక్షితమైన ప్రాంతాల్లో ఉండాలని సూచించారు రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వివరించారు వర్షాలు కారణంగా మండల పరిధిలో ఎక్కడైనా రహదారులపై అడ్డంగా చెట్లు పడిన,వాగులు చెరువుల గట్లు తెగిపడిన,ఏదైనా ఆపద సంభవిస్తే పోలీస్ వారికి సమాచారం అందించాలన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు సిబ్బంది పాల్గొన్నారు

# స్వచ్ఛ వారోత్సవాలు

**కోనేటి స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం**



ఏలేశ్వరం, జూలై 22 జనం రిపోర్టర్ : కాకినాడ జిల్లా, ఏలేశ్వరం మండలం, ఏలేశ్వరం:జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వచ్ఛభారత్ లో భాగంగా స్వచ్ఛ వారోత్సవాల కార్యక్రమంను ఇచ్చిన మార్గదర్శకాలను అనుసరించి ప్రతి నెలలో చివరి వారంలో ఈ కార్యక్రమం చేయవలసి ఉన్నది కావున ఈరోజు ఉదయం ఏడు గంటలకు బాలాజీ చౌక్ వద్ద స్పెషల్ ఆఫీసర్ ఏ.మల్లికార్జున్ రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుపబడినది కావున ఈ కార్యక్రమమునకు ప్రజా ప్రతినిధులు, కమిషనర్ కె.శివ ప్రసాద్ , ఆఫీస్ సిబ్బంది, సెక్రటరీలు మరియు మెప్మ సిబ్బంది ర్యాలీలో పాల్గొనుట జరిగినది అదేవిధంగా కోనేటి స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి వ్యాసరచన పోటీలు నిర్వహించారు.



# జడ్.రాగంపేట కండి కాలువను పరిశీలన చేసిన జనసేన పార్టీ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్...



కాకినాడ జిల్లా,గండేపల్లి,జూలై 22 జనం రిపోర్టర్ : గండేపల్లి మండలం లోని జడ్ రాగంపేట గ్రామంలోని కండి కాలువను జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పరిశీలించారు. అనంతరం స్థానిక రైతులతో మాట్లాడి విషయం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ జడ్. రాగంపేట నుంచి నాయికంపల్లి వెళ్లే దారిలో ఉన్న ఈ కండి కాలువ గుండా అనేక మంది రైతులు తమ పొలాలకు వెళుతుంటరనీ అన్నారు. ప్రస్తుతం ఈ కండి కాలువ అధిక వర్షాలతో పొంగి పొర్లుతుండడంతో రైతులు తమ పొలాల్లోకి వెళ్లే పరిస్థితి లేదని అన్నారు .ప్రస్తుతం వ్యవసాయ సీజన్ కావడంతో వ్యవసాయం సంబంధించిన పనిముట్లు, ఎరువులు తీసుకు వెళ్లే పరిస్థితి లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. మూడు గ్రామాల రైతులు ఈ కండి కాలువ దాటుకుని తమ వ్యవసాయ పొలాలకు వెళ్లాలని దీనివల్ల రైతులందరూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఈ కండి కాలువ వలన పాడి రైతుల ఇబ్బందులు మరీ ఎక్కువ అని అన్నారు. పాడి రైతులు పాడి పశువులకు గడ్డి కోసుకుని నెత్తి మీద బరువుతో ఈ కాలువ దాటుకుని రావడం అంటే వారి కష్టం వర్ణించలేనిది అని అన్నారు. వెంటనే విషయాన్ని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దృష్టికి, కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ దృష్టికి, ఉన్నతాధికారులకు నివేదిస్తానని ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ వ్యాఖ్యానించారు.

# 46వ. డివిజన్ ఎన్టీఆర్ నగర్ లోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సమీపంలో విద్యుత్ ట్రాన్స్ఫారం ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్....



రామగుండం జూలై 22 జనం రిపోర్టర్ : రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కార్పొరేటర్ పాతపల్లి ఎల్లయ్య ఆధ్వర్యంలో 46వ. డివిజన్ ఎన్టీఆర్ నగర్ లోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సమీపంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాకూర్. కార్యక్రమంలో నగర మేయర్ అనిల్ కుమార్, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు , వివిధ విభాగాల అధ్యక్షులు, సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ. గతంలో రెండు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయడమైనదని గుర్తు చేస్తూ రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి అందరు సహకరించాలని కోరారు.



# మృతి చెందిన మహిళను బైక్ పై 5 కి?మీ దూరంలో ఉన్న ఆమె స్వగ్రామానికి తరలింపు



రాజవొమ్మంగి, జూలై 22 జనం రిపోర్టర్ :అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జడ్డంగి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అంబులెన్స్ రిపేరులో ఉండ టంతో 30 గిరిజన గ్రామాల్లోని గిరిజనులకు ఎటువంటి అనారోగ్యం తలెత్తేనా తీవ్ర ఇబ్బందులు పడు తున్నారని సోమవారం జడ్డంగి ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతూ మహిళ మృతి చెందడంతో జడ్డంగి పి హెచ్ సి లో అంబులెన్స్ సౌకర్యం లేకపోవడంతో మృతి చెందిన మహిళను ద్విచక్ర వాహనంపై తరలించిన సంఘటనపై తెలుగుదేశం పార్టీ మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు ఈ సంఘటనపై ఆయన మాట్లాడుతూ సోమవారం జడ్డంగి పి హెచ్ సి పరిధిలోని మిరియాల వీధి గ్రామానికి చెందిన కుంజం అన్నపూర్ణ (60)వైద్య సేవలు నిమిత్తం వారి బంధువులు సహాయంతో ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి వైద్య చికిత్స పొందుతూ మృతిచెందారు వారి కుమారుడు వృత్తి రీత్యా లారీ డ్రైవర్ కావడంతో విధి నిర్వహణ నిమిత్తం బెంగళూరు వెళ్ళడంతో ఆసుపత్రి నుండి మృతదేహాన్ని ఇంటికి చేర్చడానికి ఎటువంటి సదుపాయాలు లేకపోవడంతో విషయం తెలుసుకున్న లారీ ఓనర్స్ యూనియన్ నాయకులు గణజాల మల్లిఖార్జున్ ప్రైవేటు అంబులెన్స్ కోసం ప్రయత్నించి,చివరికి ఫలితం లేకపోవడంతో అతని ద్విచక్ర వాహనంపై మృతదేహాన్ని 5 కిలో మీటర్లు దూరంలో వున్న ఆమె స్వగ్రామమైన మిరియాల వీధికి తరలించినట్లు తెలియజేశారు ఏజెన్సీ ప్రాంతంలో వున్న అన్ని పి హెచ్ సి లలో వైద్య సదుపాయాలతో పాటు అంబులెన్సు సౌకర్యాలు కూడా ప్రజలకు అందుబాటులోని ఉండేలా చర్యలు తీసుకోవాలని గణజాల తాతారావ్ మీడియా ద్వారా అల్లూరి జిల్లా కలెక్టర్ ను మరియు ఉన్నతాధికారులు ను కోరుతున్నారు

# పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతుంది...

**-పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్....**



రామగుండం జూలై 22 జనం రిపోర్టర్ : రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో ఏఎస్ఐ గా పనిచేస్తూ ఎస్ఐ గా పదోన్నతి పొందిన 07 మంది, హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తు ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన 06 మంది, కానిస్టేబుల్ గా పని చేస్తూ హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతులు పొందిన 16 మంది సిబ్బందిని ,రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ వారి కార్యాలయంలో అభినందించి వారి వారి ర్యాంక్ ల వారిగా పదోన్నతి చిహ్నాను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ గారు మాట్లాడుతూ. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విదులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటాం, మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ సందర్భంగా సీపీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్, ఏ ఓ అశోక్ కుమార్, ఆర్ఐ లు దామోదర్, మల్లేశం, మధు లు సూపరిండెంట్స్ ఇంద్రసేనారెడ్డి సందీప్, మనోజ్ కుమార్, సంధ్య,లు, సిసి గౌస్ , రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం పాల్గొన్నారు.



# ప్రజా పాలనలో పలు సమస్యలకు తక్షణ పరిష్కారం...

**రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ....**



రామగుండం జూలై 22 జనం రిపోర్టర్ :ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్, గోదావరిఖనిలో సోమవారం రామగుండం నియోజకవర్గ పరిధిలోని ప్రజలు తమ తమ సమస్యల గురించి, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ కి వివరించగా, వారి వారి సమస్యలపై తక్షణమే స్పందించి, దీర్ఘకాలిక సమస్యలకు కూడా పరిష్కారం చూపడం జరిగినది. సమస్యలపై వచ్చిన ప్రజలంతా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సేవలు అభినందనీయమని, సమస్య చెప్పడంతోనే పరిష్కార మార్గం చూపారని ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రామగుండంలో ఘనంగా ఎన్సీపీ పార్టీ జాతీయ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు...



రామగుండం జూలై 22 జనం రిపోర్టర్ : స్థానిక రామగుండం పట్టణం తబిత ఆశ్రమంలో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల22-07-2024 శ్రీధర్ యాదవ్ ఆధ్వర్యంలో ఎన్సీపీ పార్టీ జాతీయ అధ్యక్షులు అజిత్ పవార్ 65వ.జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మొదటగా కేక్ కట్ చేసి, పిల్లలకు కేకు, మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం తబిత ఆశ్రమంలోని పిల్లలకు నోట్ పుస్తకాలు , పెన్నులు వితరణ చేశారు. ఈ సందర్భంగా మేకల శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ 65వ జన్మదినం సందర్భంగా ఈరోజు తబిత అనాథ ఆశ్రమంలో జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగినదని, భవిష్యత్తులో అజిత్ పవార్ ఆయురారోగ్యాలతో, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, రాబోవు కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ఎన్సీపీ పార్టీ క్రియాశీలక పాత్ర పోషిస్తుందని" అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్, సంకె రాజేష్, గర్రెపెల్లి పరుశురాం గౌడ్, సుంకె నరేష్, రాంపల్లి రామాచారి, నాగరాజు లతో పాటు తబిత ఆశ్రమ నిర్వాహకులు వీరేందర్ లు పాల్గొన్నారు.

# రామగుండం రైల్వే వ్యాగిన్ క్లీనింగ్ కాంటాక్ట్ కార్మికులకు జీఓ ప్రకారంగా వేతనాలు అమలు చేయాలి....



రామగుండం జూలై 22 జనం రిపోర్టర్ : రామగుండం రైల్వే వ్యాగిన్ క్లీనింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు జి ఓ ప్రకారంగా వేతనాలు అమలు చేయాలి, సౌత్ సెంట్రల్ రైల్వే రామగుండం డిపో వ్యాగన్ క్లీనింగ్ కాంట్రాక్ట్ కార్మికులు కామదేను ట్రేడింగ్ కంపెనీ యందు విధులు నిర్వహిస్తున్నారు. సంబంధిత కాంట్రాక్టర్ జి ఓ ప్రకారంగా అన్ స్కిల్డ్ కార్మికునికి రోజుకు రూ.522/ చెల్లించాల్సి ఉండగా, రూ.350/ మాత్రమే చెల్లిస్తున్నాడు. చట్టబద్ధమైన పిఎఫ్, ఈఎస్ఐ, అమలు చేయడం లేదు. బ్యాంక్ పేమెంట్స్ చేయాల్సి ఉండగా, నేరుగా చేతికి ఇస్తున్నాడు.గత సంవత్సరం కాలంగా కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారు. జీఓ ప్రకారంగా వేతనాలు చెల్లించేలా, ఈఎస్ఐ పిఎఫ్ అమలు జరిగేలా, అలాగే పే స్లిప్స్ ఇవ్వాలని బ్యాంకు ద్వారా వేతనాలు చెల్లించేలా తగు చర్యలు తీసుకోవాలని, రామగుండం రైల్వే కమర్షియల్ సిఐ కి సిఐటియు అనుబంధ తెలంగాణ రైల్వే కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి ఎం రామాచారి, ఉపాధ్యక్షులు ఎన్.భిక్షపతి,యూనియన్ ప్రధానకార్యదర్శి బొంకూరి మహేష్, ఉపాధ్యక్షులు ఎం.డి. యాసిన్,పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీదేవీ భూదేవీ సమేత కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారికి నవ కలశ సహిత తిరుక్కల్యాణ మహోత్సవం



రాజవొమ్మంగి, జూలై 22 జనం రిపోర్టర్ :అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి నైన్టీనైన్ బిల్డింగ్స్ ఏరియాలో కొలువై ఉన్న శ్రీ శ్రీదేవీ భూదేవీ సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారికి సోమవారం శ్రవణా నక్షత్రశుభ లగ్నమందు నవ కలశ అభిషేకము తిరువారాధన, తిరుక్కల్యాణ మహోత్సవాలు ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు స్వామివారికి విశిష్ట సేవలు నిర్వహించడంతో పాటు తీర్థ ప్రసాద గోష్ఠి,శ్రీ వారి కల్యాణోత్సవం అక్షతలు భక్తులకు అందజేశారు తొలిత స్వామి వారిని అమ్మవార్లను సుగంధ ద్రవ్యాలతో అభిషేకించారు మధ్నాహ్నం 12 గంటలు నుండి అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు ఈకార్యక్రమాల్లో భక్తులందరూ అత్యంత పరమోత్కృష్టమైన శ్రీవారి సేవలో పాల్గొన్నారు, స్వామి వారి తీర్థప్రసాదాలతో పాటు అన్నప్రసాదాన్ని స్వీకరించారు ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఎన్టిపిసి ఎస్ ఐ సతీష్ ను సన్మానించిన నాయకులు....




రామగుండం జూలై 22 జనం రిపోర్టర్ :జూలై 22.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ ఎస్.ఐగా బాధ్యతలు చేపట్టిన కే సతీష్ ని, మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవల బదిలీల్లో భాగంగా రామగుండం నుండి ఎస్సై సతీష్ ఎన్టిపిసి కి బదిలీపై వచ్చారు.ఉమ్మడి ఎల్కలపల్లి మాజీ సర్పంచ్ చిలుముల నాగరాజు ,శాంతినగర్ హౌసింగ్ సొసైటీ మాజీ అధ్యక్షులు నల్లల ప్రణీత్ బాబు , చిలుముల రాజయ్య, అంజి తదితరులు పాల్గొన్నారు.

# బసంత్ నగర్ రైల్వే పై ఓవర్ బ్రిడ్జి రాజీవ్ రహదారిపై నూతన రోడ్డు పూర్తయినప్పటికీ, ఇంకా ప్రారంభోత్సవానికి నోచుకోలేదు....



రామగుండం **జూలై 22 జనం రిపోర్టర్ :** రామగుండం నియోజకవర్గంలోని బసంత్ నగర్ రైల్వే పై ఓవర్ బ్రిడ్జి రాజీవ్ రహదారిపై నూతన రోడ్డు పూర్తయినప్పటికీ వాహనాల రాకపోకలను ప్రారంభించకపోవడంతో వాహనదారులు చాలా ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని, బి ఆర్ ఎస్ నాయకులు కౌశిక హరి అభిప్రాయపడ్డారు. ముందుగా కౌశిక హరి తన కార్యకర్తలతో మైసమ్మ గుడి వద్దకు చేరుకొని మైసమ్మ తల్లికి కొబ్బరికాయను కొట్టి అనంతరం మాట్లాడుతూ. ఎన్నో ఏళ్లుగా రాజీవ్ రహదారి రైల్వే ఓవర్ బ్రిడ్జిపై సరైన రోడ్డు లేక వాహనదారులు ఇబ్బందులు పడుతుంటే గత ప్రభుత్వంలో కేసీఆర్ కేటీఆర్ చొరవతో రోడ్డు నిర్మాణం చేయడం జరిగిందని, కానీ పూర్తయిన రోడ్డును కూడా ప్రారంబి ంచకుండా ఇప్పుడు గెలిచిన పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ,దానివల్ల రాజీవ్ రహదారిపై వెళ్లే వాహనదారులు చాలా ఇబ్బందులకు గురవు తున్నారని, ఏదైనా ప్రమాదం జరగక ముందే వెంటనే ఈ రోడ్డును ప్రారంభి ంచాలని, లేనిపక్షంలో రోడ్డుకు అడ్డంగా పోసిన మట్టిని తొలగించడం జరుగుతుందని బి అర్ ఎస్ నాయకుడు కౌశిక హరి తెలిపారు.



# మార్షల్ ఆర్ట్స్ స్పార్క్, కుంగ్పు ,కరాటే క్లబ్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో మాస్టర్ మునీర్ ఆలీ కి ఘన సన్మానం...



రామగుండం **జూలై 22 జనం రిపోర్టర్ :**పెద్దపెల్లి జిల్లా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గురు పౌర్ణమి పురస్కరించుకొని, రామగుండం మార్షల్ ఆర్ట్స్ ,స్పార్క్ ,కుంగ్పు, కరాటే క్లబ్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో మాస్టర్ మునీర్ ఆలీ ని వారి శిష్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారి శిష్యులు మాట్లాడుతూ, గత 25 సంవత్సరాల శ్రుతులను గుర్తు చేసుకోవడం జరిగిందని, గురువు అంటే విద్య బోధన కంటే ముందు క్రమశిక్షణ నేర్పించే వారిని ఆయన నేర్పిన క్రమశిక్షణ ఇప్పటికీ మా జీవితాల్లో ఉపయోగపడుతుందని, పలువురు విద్యార్థులు గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా కన్న తల్లిదండ్రులను ఎలా అయితే మర్చి పోకూడదొ అలాగే విద్యాబుద్ధులు నేర్పిన గురువులను కూడా మర్చిపోకూడదని, మా జీవితం ఉన్నంతవరకు మా మాస్టర్ అయినా ఎండి మునీర్ ఆలీ ని మర్చిపోమని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా మాస్టర్ మునీరు ఆలీ మాట్లాడుతూ. గత కొద్ది సంవత్సరాల క్రితం నేను నేర్పిన విద్యను గుర్తుపెట్టుకొని నన్ను మర్చిపోకుండా మళ్ళీ పిలిచి, నాకు నా పూర్వ విద్యార్థులు సన్మానించడం నాకు ఎంతో గర్వంగా ఉందని మాస్టర్ ఎండి మునీర్ ఆలీ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి శంకర్, ఎండి సాజిద్, అర్జున్, ఇసంపల్లి అంజుల్, గుర్రాల నరసింహులు, గాదం రామస్వామి, ఎండి హాజీ, పొన్నాల శ్రీనివాస్ ,ఎండి సలీం బేగ్, నిమ్మ రాజుల రవి, పూసల యాదగిరి, దారంగుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం



నందలూరు, **జూలై 22 జనం రిపోర్టర్ :**ఉమ్మడి కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో సోమవారం నాడు నందలూరు జనసేన పార్టీ కార్యాలయం నందు జనసేన నాయకులు ,జనసైనికుల సమక్షంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా యల్లటూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, అందులో భాగంగా మండలంలో పెద్ద ఎత్తున యువత పాల్గొని సభ్యత్వ%శీ% నమోదు చేసుకున్నారని తెలిపారు. అలాగే ప్రతి ఒక్క జనసేన కార్యకర్త, జనసేన వీర మహిళలు జనసేన పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పీటీసీ యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, శింగంశెట్టి సురేష్,చల్లా నాగేంద్ర, ఆకుల చలపతి,నడిగడ్డ క్రిష్ణయ్య, తిప్పాయపల్లె ప్రశాంత్, మండెం కృష్ణ, తోట శ్రీను, శ్రీరాములు, రాజు, శ్రీనివాసులు,భాస్కర్, మహేష్, గణేష్, హరి తదితరులు పాల్గొన్నారు.

# మడిపెల్లి మల్లేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల పిల్లలకు నోట్ బుక్స్ అందజేసిన అసం పల్లి లక్ష్మీ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్...



రామగుండం **జూలై 22 జనం రిపోర్టర్ :** దైవ సమానులైన పిల్లలకు సహాయం చేయడం దైవకార్యంతో సమానమని రామగుండం ఎం.ఈ.ఓ ఆరేపల్లి రాజయ్య అన్నారు.రామగుండం కార్పొరేషన్ రెండవ డివిజన్ ఎన్టీపీసీ పి కె రామయ్య కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలోనీ విద్యార్థిని, విద్యార్థులకు అసంపెల్లి లక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ ఆసంపల్లి శ్రీనివాస్(వాసు) సహకారంతో, సేవ స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ ఆధ్వర్యంలో సోమవారం చిన్నారులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం ఎం.ఈ.ఓ. ఆరేపల్లి రాజయ్య హాజరై విద్యార్థిని,విద్యార్థులకు బుక్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఎం.ఈ.ఓ. మాట్లాడుతూ. నిరుపేద విద్యార్థులైన విరికి సహాయం చేయాలన్న ఆలోచన వచ్చిన ఫౌండేషన్ చైర్మన్ ఆసంపల్లి శ్రీనివాస్, సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ లు దన్యులని అన్నారు. మట్టిలో మాణిక్యాలైన పేద విద్యార్థుల నుండే భవిష్యత్తు తరాల ఆశాకిరణాలు పుట్టుకొస్తారని ఎం.ఈ.ఓ. తెలిపారు.అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ, విద్యార్థులు మంచి ఉన్నతులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసుంధర, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు సంధ్య , వాణి, ప్రశాంత్, పావని ,జుల రవి,చిగురు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్...

## తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి...

### అంతర్గాం మండల రెవెన్యూ డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించిన బిజెపి మండల అధ్యక్షుడు బాణాల స్వామి...




రామగుండం **జూలై 22 జనం రిపోర్టర్ :** అంతర్గాం మండల కేంద్రంలోని అంతర్గాం మండల రెవెన్యూ డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించిన అంతర్గాం మండల బిజెపి పార్టీ అధ్యక్షులు బాణాల స్వామి .ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బాణాల స్వామి మాట్లాడుతూ. రామగుండం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి కందుల సంధ్యారాణి ఆదేశానుసారం, రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి ఎన్నికల సభలు బీసీ డిక్లరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల లోపే కుల గణనం చేసి బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీ రిజర్వేషన్లు పెంచుతామని, స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 23 శాతం నుండి 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సివిల్ కాంట్రాక్టు ,మెయింటినెన్స్ కాంట్రాక్టర్లు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ గొల్ల, కురుమలకు అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే రెండవ దశ గొర్రెల పంపిణీకి సంబంధించిన రెండు లక్షల రూపాయలు లబ్ధిదారుని అకౌంట్లో వేస్తామని హామీ ఇచ్చి, హామీలను మరిచిపోయి గొల్ల, కుర్మాలను మోసం చేశారని బీసీ సబ్ ప్లాన్ కు తగిన నిధులు మంజూరు చేసేందుకు మొదటి అసెంబ్లీ స్టేషన్లోనే కట్టుబద్ధమైన హోదాతో జ్యోతిరావు పూలే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ,ఏడాదికి 20 వేల కోట్ల రూపాయలు చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి, 8 నెలలు గడుస్తున్న నిధుల విషయం పైన ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఎంబీసీ కులాలకు ప్రత్యేక సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయలేదు అన్ని బీసీ కులాల సమగ్ర అభివృద్ధికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, బిసి యువతకు చిరు వ్యాపారాలు నిర్వహి స్తున్న ఉన్నత విద్య కోసం వడ్డీ లేకుండా కూచికస్తూ లేకుండా, పదిలక్షల రుణాలు ఇస్తామని బీసీ కుటుంబాల యువతకు ర్యాంకుతో సంబంధం లేకుండా మొత్తం ఫీజు రిమెంబర్స్ మెంట్ ఆరు నెలల్లోగా ఇస్తామనీ ఇవ్వకుండా, బీసీ యువతకు ఉద్యమాలకు అర్హత లేకుండా చేస్తున్నారని సమయం గడుస్తున్నప్పటికీ రాష్ట్రంలో ఉన్నటువంటి మత్స్య కారుల సంఘాలకు చేప పిల్లల పంపిణీ చేయకుండా, బీట్లు ఆహ్వానించి 100 కోట్ల రూపాయల వరకు అవినీతికి తెరలేపినట్టుగా అర్థమవుతుంది. ముదిరాజ్ గంగపుత్ర గౌడ సంఘం ,మున్నూరు కాపు, పద్మశాలి, విశ్వకర్మ ,రజక సామాజిక వర్గాలకు ఇచ్చిన హామీలన్నీ కూడా నెరవేర్చేందుకు ఎటువంటి చర్యలు గాని, కనీసం క్యాబినెట్ సమావేశాల్లో కూడా నిర్ణయాలు గాని తీసుకోలేదని, పైన తెలిపిన విషయాలకు నిరసనగా భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగిందని, దీనికి ప్రభుత్వం వెంటనే వారం రోజులలో పై విషయాలపై చర్యలు ప్రారంభించక పోతే లక్షల మంది బీసీలతో అన్ని కలెక్టరేట్ లలో ధర్నాలు, నిరసనలు, దీక్షలు చేపడతామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంతర్గాం మండల బిజెపి పార్టీ అధ్యక్షులు బాణాల స్వామి, బిజెపి పార్టీ అంతర్గాం మండల నాయకులు బాలస్వామి సత్తయ్య గౌడ్ ,శాఖ పురం కుమార్, సురువు లక్ష్మణ్ గౌడ్ ,నవీన్ ,పి రాజు ,వి గంగారం, నడిబొట్టు రవి ,గుండ రాములు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి నేతలు,



హసన్ పర్తి మండలం **జూలై 22 జనం రిపోర్టర్ :** హసన్ పర్తి 66వ డివిజన్ ఓబిసి మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెద్దమ్మ నాగరాజు ఆధ్వర్యంలో మండల కేంద్రం డిప్యూటీ తహసీల్దార్ కి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు. బీసీలకు రిజర్వేషన్లు,గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ,బీసీ సబ్ ప్లాన్,ఎంబీసీ కులాలకు ప్రత్యేక సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏర్పాటు, అన్ని బీసీ కులాల సమగ్ర అభివృద్ధికి కార్పొరేషన్లు ఏర్పాటు,బీసీ కుటుంబాలకు ర్యాంకుతో సంబంధం లేకుండా ఫీజు రియంబర్స్మెంట్,బీసీ అన్ని సామాజిక వర్గాలకు ఇచ్చిన హామీలన్నీ కూడా నెరవేర్చేందుకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు కావున ప్రభుత్వం వెంటనే స్పందించి బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోరాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మారపెల్లి రామచంద్రారెడ్డి, మాజీ ఎంపిటిసి పిట్టల కుమారస్వామి,రైల్వే బోర్డు మెంబర్స్ మేకల హరిశంకర్,దాసరి రాజు,66 డివిజన్ అధ్యక్షులు మారం తిరుపతి,బీజేపి నాయకులు చకిలం రాజేశ్వరరావు,ఎర్రగట్టు దేవస్థానం మాజీ చైర్మన్ పెద్దమ్మ శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పర్లపెల్లి రాజు కుమార్,డివిజన్ ప్రధాన కార్యదర్శి మట్టెడ సుమన్, కార్యదర్శి ఇమ్మడి కరుణాకర్,బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు కుంభకర్ సాయికిరన్, నాయకులు గురుమూర్తి శివ కళ్యాణ్,పెద్దమ్మ కుమారస్వామి, శీలం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు



# బిజెపి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైంది...

## కోడిపుంజుల జ్యోతి "పి.ఓ.డబ్ల్యు" జిల్లా అధ్యక్షురాలు...




రామగుండం **జూలై 22 జనం రిపోర్టర్ :** ఎన్టీపీసీ ఆటోనగర్ లోని ఐఎఫ్టియు కార్యాలయంలో "ప్రగతిశీల మహిళా సంఘం టౌన్ అధ్యక్షురాలు బి సరోజన అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ జనరల్ బాడీ సమావేశానికి జిల్లా అధ్యక్షురాలు కోడిపుంజుల జ్యోతి ముఖ్య వ్యక్తగా హాజరై మాట్లాడుతూ. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళకు రక్షణ కరువైందని, లైంగిక వేధింపులు, హత్యలు, హత్యాచారాలు, గృహ హింస మరింత పెరిగాయని, స్త్రీ పురుష సమానత్వం కోసం, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో సమబాగం కోసం గత అర్ధ శతాబ్దంలో పి.ఓ.డబ్ల్యూ అనేక పోరాటాలు నిర్వహించిందని, లైంగిక వేధింపుల నిరోధక చట్టం, గృహహింస నిరోధక చట్టాల కోసం వాటి అమలు కోసం పి.ఓ.డబ్లు బలమైన పోరాటాలు చేసిందని తెలియజేశారు. పేరుకు మహిళలకు 33 శాతం రిజర్వేషన్ పార్లమెంటులో చట్టం చేసినా అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం వచ్చాక స్త్రీలపై హింస, మతోన్మాదం పెరిగిపోయిందని, మహిళా మల్లాయోధుల పై బిజెపి ఎంపీ "బ్రీజ్ భూషణ్" వేధింపులకు పాల్పడ్డారని, లైంగిక వేధింపుల చట్టం ఉన్నప్పటికీ అతనిపై ఎలాంటి కేసులు నమోదు కాలేదని ఆ చట్ట అమలు కోసం పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. బిల్కిస్ భానుపై సామూహిక హత్యాచారం, హత్యకు పాల్పడిన వారిని విడుదల చేసి పరోక్షంగా బిజెపి పార్టీ సన్మానించిందని విమర్శించారు. మరొకవైపున భారత రాజ్యాంగ విరుద్ధంగా సి.ఏ.ఏ, ఎన్.ఆర్.సి, పౌర చట్టాలను తీసుకువచ్చి మత ఉన్మాదంతో వ్యవహరించిందని, ఒకే దేశం, ఒకే మతం, ఒకే జాతి పేరుతో భిన్నజాతుల,మతాల సమూహారమైన భారత జాతీయతకు స్ఫూర్తికి భిన్నంగా బిజెపి పార్టీ వ్యవహరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. తిరిగి మహిళలపై మనువాదన్ని ఒక్కొక్కటిగా వారి హక్కులను హరిస్తూ, అణిచివేస్తుందని దుయ్యబట్టారు. పితృ స్వామిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతూనే నేడు తమ హక్కుల కోసం, భూమి కోసం, భుక్తి కోసం, ఈ దేశ విముక్తి కోసం పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అలాగే ఈనెల 28వ. తారీఖున గోదావరిఖని ఐఎఫ్టియు కార్యాలయంలో జరిగే "జిల్లా మహాసభ" ను అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పి.ఓ. డబ్ల్యు నూతన మండల కమిటీ ఈక్రింది విధంగా ఎన్నుకోవడం జరిగింది, అధ్యక్షులుగా అధ్యక్షురాలుగా బి సరోజినీ, ఉపాధ్యక్షులుగా ఎస్ రాయమల్లమ్మ, ప్రధాన కార్యదర్శిగా పి కవిత, సహాయ కార్యదర్శిగా కనుకలక్ష్మీ , కోశాధికారిగా రాధ , కార్యవర్గ సభ్యులు, డి శంకరమ్మ, స్వరూప, బి శివరంజని, పద్మ, మహేశ్వరి, పి లక్ష్మి. మొత్తం 11 మందితో కమిటీ వేయడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు శంకరమ్మ, లక్ష్మి,పద్మ, స్వరూప, సంధ్య, లావణ్య, మల్లేశ్వరి, కవిత లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్క లంబ గారిని కలిసిన జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలుపామేనా జ్యోతి భీమ్ భరత్..!!



వికారాబాద్ **జూలై 22 జనం రిపోర్టర్ :** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ రోజు ఢిల్లీ లో జరుగుతున్న నేషనల్ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో నీట్ పేపర్ లీకేజీ కి సంబందించిన పలు అంశాలపై చర్చించి జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్క లంబ గారిని కలిసి మరియు వీరితో పాటుగా తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు , రంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జయమ్మ , రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ , మరియూ రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఇంచార్జి సదాలక్ష్మి హాజరై పలు అంశాలపై చర్చించారు... ఈ కార్యక్రమంలో పాల్గొన్న చేవెళ్ళ నియోజక వర్గ మహిళా కాంగ్రెస్ నాయకురాలు రమ్య రెడ్డి, పొడువు నాగమణి ,సుశీల ,ప్రత్యూష, పుష్ప తదితరులు పాల్గొన్నారు ...

# వలస కూలీల పిల్లలందరూ ప్రతిరోజు బడికి వచ్చి చదువుకోవాలి..!!

## అంకిత ఫౌండేషన్ వికారాబాద్ డివిజన్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్..!!






వికారాబాద్ **జూలై 22 జనం రిపోర్టర్ :** వికారాబాద్ మండల పరిధిలోని శ్రీరామ్ నగర్ , జాంబ పూర్ తాండ, కొట్టం గుట్ట తండా మరియు మద్దుల గడ్డ తండాలలోని ప్రాథమిక పాఠశాలలో 105 మంది విద్యార్థులకు అంకిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు, మాట్స్ , చెప్పులు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... పేద తల్లిదండ్రులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడం వలన వారు పిల్లల చదువులు ఆర్థిక ఇబ్బందులతో మధ్యలోనే మానివేయడం జరుగుతుందని ,అలాంటి పిల్లలను గుర్తించి , మోటివేషన్ చేసి తిరిగి బడులకు ప్రతిరోజు వెళ్లే విధంగా సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక వలస కూలి , భవన నిర్మాణ కార్మికులు ఈ శ్రమ్ కార్డులు, లేబర్ కార్డు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టిందని వాటిని లబ్ధి పొందాలి అంటే ఈ శ్రమ్ కార్డు ,లేబర్ కార్డు తప్పనిసరి అవసరమని తెలిపారు. పది సంవత్సరాల లోపు ఆడపిల్లలకు సుకన్య సమృద్ధి యోజన పథకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు ప్రతి ఒక్కరూ సుకన్య సమృద్ధి యోజనలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మురళి, వరలక్ష్మి, మహేందర్ , బొగేష్ చంద్రయ్య, అంకిత ఫౌండేషన్ వికారాబాద్ మండల కోఆర్డినేటర్ బి సంజీవరావు, అంగన్వాడి టీచర్లు, ఎస్ఎంసి కమిటీ సభ్యులు, డ్వాక్రా మహిళలు , యువజన సంఘాల ప్రతినిధులు ,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు ను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ భీమ్ భరత్..!!



వికారాబాద్. జులై 22 శంకరపల్లి **జూలై 22 జనం రిపోర్టర్ :** సోమవారం తంగేడిపల్లీ టూ శంకర్ పల్లీ వయా. మడి కట్టు సంకెపల్లి, అంతప్ప గూడెం, పర్వేద గ్రామాల్లో మూడు సంవత్సరాల క్రితం ఆగిపోయినట్టి ఆర్టీసీ బస్ సర్వీస్ సౌకర్యం మన చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేన భీం భరత్ సహకారంతో పున: ప్రారంభించడం జరిగింది. ఆర్ టి సి బస్ ని ప్రారంభించి టిక్కెట్టు తీసుకుని ఆయా గ్రామాల్లో బస్సులో ప్రయాణం చేసి మరియు గ్రామాల నుండి బస్సులో భారీ సంఖ్యలో ఎక్కిన స్త్రీలకు మహాలక్ష్మి టికెట్లు ఇప్పించారు..... అనంతరం ఆయా గ్రామ ప్రజలకు అందరికి ఆర్ టీ సి సిబ్బందికి సహకరించాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కి లాభం చేకూరేల సహకరించాలని కోరారు...ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు చింపుల సత్య నారాయణ రెడ్డి చేవెళ్ళ సర్పంచ్ ఆగి రెడ్డి డీవీఆర్ నేషనల్ నాయకులు షేర్ అనంత రెడ్డి శంకర్పల్లి మండలం మరియు మున్సిపల్ నాయకులు మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు. మున్సిపల్ కౌన్సిలర్లు. యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ యు ఎస్ ఐ నాయకులు ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ప్రతి గ్రామం లోని ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు....



## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి..!!

### -ప్రజావాణిలో 178 దరఖాస్తులు స్వీకరణ..!!

### -జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్...!!



వికారాబాద్ **జూలై 22 జనం రిపోర్టర్ :** జిల్లా లో పనిచేసే ప్రతి జిల్లా అధికారి క్షే త్ర స్థా యి లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకోవాలని, మీ పరిది లోఉండే మండలాల్లో పర్యటించి ఎ ఎ పనులు జరుగుతున్నాయి, ఇంకా జరగాలసిన పనులు ఏవి పెండింగ్ ఉన్నవో తెలుసుకోవాలని అధికారులకు ఆదేశించారు. జిల్లా లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశించారుసోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు 178 మంది దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన 178 అర్జీలు రాగా భూ సర్వే,పెన్షన్ , ఇతర భూ సమస్యలకు సంబంధించినవి, ఇతర శాఖలకు సంబంధించినవి దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు ఆర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వెంట వెంటనే పరిష్కారం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఇంచార్జి లోకల్ బాడీస్ సుధీర్, అదనపు కలెక్టర్ రెవిన్యూ లింగ్యా నాయక్ , ట్రైని కలెక్టర్ ఉమా హారతి,ఆర్డీవో వాసు చంద్ర,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సదస్సును జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపిన ముడిమడుగుల మల్లన్న...



రామగుండం **జూలై 22 జనం రిపోర్టర్ :** తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి ఆధ్వర్యంలో జూలై 21న నిర్వహించిన రైతు సదస్సును జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి కృత జ్ఞతలు తెలుపుతున్నట్లు, ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముడి మడుగుల మల్లన్న సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ. సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సదస్సు నిర్వహించడానికి సింగరేణి కమ్యూనిటీ హాల్ ఇప్పించిన ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనప్రసాద్ కు, నాయకులు ధర్మపురికి, రైతు సదస్సుకు ముఖ్య వక్తలుగా వచ్చి రైతు సమస్యలు, వాటి పరిష్కారాలపై సందేశాన్ని ఇచ్చిన ఓయూ ప్రొఫెసర్ ఖాసీం, భారత్ బచావో వ్యవస్థాపకులు గాదే ఇన్నయ్య , పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్, మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తిరుపతయ్య, సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ కు, రైతులకు, ప్రజా సంఘాల నాయకులతోపాటు, హాజరైన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలుపుతున్నానన్నారు. అందరిలో నేను ఒక్కడిని అని, అందరం కలిసి రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగుదామని తెలిపారు. తెలంగాణ రైతు సమస్యల సాధన కొరకు అందరూ సహకరించాలని కోరారు.

## కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిగా బైరగోని మొగిలయ్య




హసన్ పర్తి మండలం **జూలై 22 జనం రిపోర్టర్ :** వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు హసన్ పర్తి మండలంలోని గ్రామం అర్వపల్లి లో కాంగ్రెస్ కార్యకర్త లు మరియు మండల అధ్యక్షులు పో రెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ అధ్యక్షునిగా బైరగోని మొగిలయ్య ను ఎన్నుకోవడం జరిగింది ఉపాధ్యక్షుడిగా తగరం రాజు, బీసీ సెల్ అధ్యక్షునిగా మంచాల కృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా కంగనాల రాజు, సోషల్ మీడియా ఇన్చార్జిగా బైరగాని రాజశేఖర్ ను ఎన్నుకోవడం జరిగింది దీనికి గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజుకు, మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు

## పేకాట స్థావరంపై దాడులు నిర్వహించిన హసన్ పర్తి పోలీసులు



హసన్ పర్తి మండలం **జూలై 22 జనం రిపోర్టర్ :** నమ్మదగిన సమాచారం మేరకు హసన్ పర్తి సి.ఐ సురేష్ ఆధ్వర్యంలో హసన్పర్తి ఎస్సై దేవేందర్ మరియు వారి సిబ్బంది కానిస్టేబుల్ (క్రాంతి,మధు, వివేకానంద, మరియు రాజశేఖర్ లతో వంగపహాడ్ గ్రామంలో బలబోయిన మల్లయ్య ఇంటి ఆవరణంలో పేకాట ఆడుతున్న ఎనిమిది మంది వ్యక్తులను పట్టుకోవడం జరిగింది (ఒక వ్యక్తి పారిపోవడం జరిగింది) పేకాట ఆడుతున్న 9 మంది వ్యక్తుల పేర్లు: ముసుకు రమేష్ గొర్రె వెంకటేష్, బొల్లె బోయిన మల్లయ్య గుర్రపు రవీందర్ కోరే కుమారస్వామి గోనె కేశవ్ బైరగాని పరమేష్ వేముల రాజు మరియు పారిపోయిన వ్యక్తి రాజశేఖర్ )లను అదుపులోకి తీసుకొని తనిఖీలు నిర్వహించగా వారి వద్ద నుండి నగదు 11680/- , 52 పేక ముక్కలు, 9 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగింది

## జనసేన పార్టీ వీరమహిళ సీతా మహాలక్ష్మిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరీ,ఉమ్మడి కూటమి నాయకులు



రాజవొమ్మంగి, **జూలై 22 జనం రిపోర్టర్ :** టిడిపి జనసేన ఉమ్మడి కూటమిగా ఏర్పడినప్పుడు నుంచి అనేక కార్యక్రమాల్లో పాల్గొని చురుగ్గా పనిచేసిన అడ్డతీగల మండలం బొడ్లంక గ్రామానికి చెందిన జనసేన వీర మహిళ సీతామహాలక్ష్మి ప్రాణాపాయ స్థితిలో ఉన్నారన్నా విషయం తెలిసి వెంటనే సోమవారం రాజమండ్రి జి.ఎస్.ఎల్ హాస్పిటల్ కి వెళ్లి ఆమెను రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరీ పరామర్శించారు ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు మరియు నియోజకవర్గం టీడీపీ జనసేన ఉమ్మడి సమన్వయకర్తలు కుర్లా రాజశేఖర్ రెడ్డి, రాజవొమ్మంగి జెడ్పీటీసీ వడుగుల జ్యోతి, రాజవొమ్మంగి అడ్డతీగల జనసేనా మండల అధ్యక్షులు పాపోలు శ్రీను,బొదిరెడ్డి త్రిమూర్తులు,మాజీ ఎంపీటీసీ కారం శేషాయమ్మ, స్వామి,పల్లా అప్పారావు,లోకేష్,శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

# వరద ముంపుకు గురైన ప్రాంతం ను సందర్శించిన డిసిపి....

### -బోటు నడిపిన డి. సి. పి

### మంచిర్యాల ఎగ్గడి భాస్కర్...

### -లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి....

రామగుండం **జూలై 22 జనం రిపోర్టర్ :** రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ చెన్నూరు రూరల్ నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని, వేమనపల్లి మండలం లో గత 5 రోజులుగా కురుస్తున్న వర్షానికి ప్రాణహిత నదిలో నీటి ప్రవాహం పెరిగి రచర్ల,





మల్కలపేట మధ్య గల వంతెన మునిగిపోయింది, ప్రజలు అత్యవసర పరిస్థితులలో ప్రయాణం చేయలేక పోయారు. అట్టి సమాచారం తెలిసిన రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్, డిసిపి మంచిర్యాల కి రాచర్లకి జిల్లా పోలీసు రెస్క్యూ టీమ్ తో వెళ్లి అక్కడ ప్రజల పరిస్థితి చూసి వారికి సహాయం అందించామని తెలపగా, డిసిపి భాస్కర్ జైపూర్ ఎసిపి ఏ వెంకటేశ్వర్లు, చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్ లతో కలిసి రెస్క్యూ టీమ్ తో స్వయంగా బోటు నడిపి రాచర్ల మధ్య బ్రిడ్జి మునిగిపోయిన ప్రాంతానికి, రహదారి దిగ్బంధం ప్రాంతానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించి, అక్కడి ప్రజలకు పోలీసుల ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారని దైర్యం నింపారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ. వర్షం కారణంగా రహదారులన్ని జలమయమయ్యాయి. వాహనదారులు ప్రయాణాలు చేసేటప్పుడు రోడ్లపై ఉన్న గుంతలు నీటితో నిండి ఉండటం వలన రోడ్డు ప్రమాదాలకు గురి అయ్యా అవకాశం ఉందని, అత్యవసరమయితే తప్ప బయటకి రావద్దని జిల్లా డిసిపి ఏ.భాస్కర్ తెలిపారు. భారీ వర్షాల కారణంగా జిల్లాలోని వాగులు వంకలు, చెరువులు,నదులు పొంగి ప్రవహిస్తున్నందున లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తూ ఉండాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతి గ్రామం నుండి ఎప్పటికప్పుడు పరిస్థితిని గురించి సమాచారాన్ని సేకరించి అవసరమైతే అక్కడికి చేరుకొని ,ప్రజలకు అండగా ఉండాలని తెలియజేసారు. జిల్లాలోని ముంపు ప్రాంతాలను ముందుగానే గుర్తించి ఇతర శాఖలతో సమన్వయం పాటిస్తూ, పోలీస్ యంత్రాంగం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. ఉధృతంగా ప్రవహిస్తున్న నదులను పొంగిపొర్లుతున్న చెరువులను, వాగులను చూడటానికి బయటికి వచ్చి ప్రమాదాల బారిన పడవద్దని విజ్ఞప్తి చేశారు. ఆపదలో ఉన్నవారు డయల్ 100నకు ఫోన్ చేసి పోలీసు వారి సేవలను వినియోగించుకోవాలని తెలియజేసారు.

# తీరిన రుణం.. రైతుకుతగ్గిన భారం..!!

### -కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారికి రైతులకు ముఖాలలో చిరునవ్వు చూడడమే తన లక్ష్యం..!!

### -ఏకకాలంలోనే తెలంగాణలో 2 లక్షల రుణమాఫీ..!!

### -కాంగ్రెస్ పార్టీ శ్రేణుల గ్రామాలలో సంబరాలు..!!

### -కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామా వెంకటరెడ్డి..!!

వికారాబాద్ **జూలై 22 జనం రిపోర్టర్ :** నవాబుపేట్ మండల పరిధిలోని పలు గ్రామాలలో రైతులకు ఏకకాలంలోనే రెండు లక్షల రుణమాఫీ చేయడంతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని సంబరాలు చేసుకుంటున్నారని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ నవాబుపేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్



యాదవ్ మాట్లాడుతూ. రైతులకు రుణమాఫీ చేసిన రైతు బాంధవుడు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి గ్రామాలలో మండలాలలో పాలాభిషేకం చేస్తూ సంబరాలు చేసుకుంటున్నారని రైతు అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఇందులో భాగంగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీని అందివ్వడం జరుగుతుందన్నారు రైతు రుణమాఫీతో రైతు కళ్ళల్లో ఆనందం వెల్లువిరిసిందని కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను త్వరలో పూర్తిగా అమలు చేయనుందన్నారు గత ప్రభుత్వాలు రైతులను విస్మరించాయన్నారు రైతులకు రుణమాఫీ చేస్తే బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు రాజీనామా చేస్తానని సవాల్ విసిరాడని వెంటనే హరీష్ రావు రాజీనామా చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు రైతు అభివృద్ధి చెందాలంటే ఆ ఘనత కాంగ్రెస్ తోనే సాధ్యమైతుందని ఆయన పేర్కొన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకొని ఏకకాలంలోని రెండు లక్షల రుణమాఫీ ప ప్రకటిస్తుండడంతో గ్రామాలలో మండల స్థాయిలో సంబరాలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు గ్రామాలలో తప్ప కాయలు కాల్చి మిఠాయిలు పంచుకుంటూ ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నా రైతుల కోరికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీర్చాలని ఆగస్టు 15 నాటికి పూర్తి స్థాయిలో రెండు లక్షల రుణమాఫీ చేసి రైతుల కష్టాలు తీరుస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు

# చంద్రబాబుకు భయం - విపక్ష హోదా అందుకే ఇవ్వట్లేదు

వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో ఢిల్లీలో చేయబోతున్న ధర్నాపై జగన్ కీలక ప్రకటన చేశారు. కేవలం 50 రోజుల్లోనే ఈ ప్రభుత్వం అన్నింటా వైఫల్యం చెందిందని..రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. ఈ అరాచకపాలన పట్ల ప్రజల్లో వ్యతిరేకత మొదలైందన్నారు. అందుకే ప్రభుత్వం వేసే ప్రతి అడుగులోనూ భయం కనబడుతోందని స్పష్టం చేశారు.

### బడ్జెట్ పెట్టడానికి కూడా ప్రభుత్వాకి భయం

చంద్రబాబు ప్రభుత్వం ఎంతగా భయపడుతోంది అంటే.. ఈ ఏడాది 12 నెలల కాలానికి పూర్తిస్థాయి బడ్జెట్ కూడా ప్రవేశపెట్టలేక పోతోందన్నారు. దేశంలోనే తొలిసారిగా ఒక రాష్ట్రం ఒక ఏడాదిలో 7 నెలలు ఓట్ ఆన్ ఎక్కౌంట్ మీదే నడుస్తోంది అంటే ప్రభుత్వానికి ఎంత భయం ఉందన్న విషయం అర్థమవుతుందన్నారు. ఎన్నికల ముందు ప్రజలను మోసం చేస్తూ, మభ్య పెడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయలేని స్థితి ఉందని స్పష్టంగా కనిపిస్తోందన్నారు. చంద్రబాబు ఎంతగా భయపడుతున్నాడంటే.., పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెడితే, ఆ హామీలు అమలు చేయలేమన్న గుట్టు బయట పడుతుందన్న "భయం" ఉందన్నారు. ఎన్నికల్లో చేసిన మోసపూరిత హామీలు, అమలు చేయని పరిస్థితిలో.., ప్రజలు ఎక్కడ ప్రశ్నిస్తారో అన్న "భయం"లో ఉన్నారన్నారు. అందుకే ప్రజల దృష్టిని మళ్లించే రాష్ట్రంలో అరాచకాలను ప్రోత్సహించడం ద్వారా భయానక పరిస్థితి తీసుకొస్తున్నారని ఆరోపించారు. హత్యలు, దాడులు, దౌర్జన్యాలు, ఆస్తుల విధ్వంసం.. వీటన్నింటి ద్వారా ఎవరూ ప్రశ్నించే సాహసం చేయకూడదు అన్న పరిస్థితి సృష్టిస్తున్నారని విమర్శించారు.

### ప్రశ్నిస్తామన్న భయంతోనే ప్రతిపక్ష నేత హోదా ఇవ్వట్లేదు !

ప్రస్తుత అసెంబ్లీలో రెండే పక్షాలు ఉన్నాయి. ఒకటి అధికార



పక్షం. మరొకటి ప్రతిపక్షమని జగన్ గుర్తు చేశారు. ప్రతిపక్షంగా కూడా ఒకే పార్టీ ఉంది. కాబట్టి, ఆ పార్టీనే ప్రతిపక్షంగా గుర్తించాలి. ఆ పార్టీ నాయకుడినే, ప్రతిపక్ష నాయకుడిగా గుర్తించాలన్నారు. కానీ, ఆ పని చేస్తే.. అసెంబ్లీలో కూడా ప్రశ్నిస్తారన్న భయం పట్టుకుందన్నారు. ప్రతిపక్ష పార్టీని, ప్రతిపక్ష నేతను గుర్తిస్తే ప్రజా సమస్యలు ప్రస్తావించడానికి అసెంబ్లీలో ఒక హక్కుగా మైక్ ఇవ్వాల్సి ఉంటుందని.. అసెంబ్లీలో హక్కుగా మైక్ ఇస్తే, ప్రజల తరపున సభలో చంద్రబాబు ప్రభుత్వాన్ని విపక్షనేత ఎండగడతారని, ఆ విధంగా వారి నిజస్వరూపం ప్రజలకు తెలుస్తుందన్న భయంతో.. ఈ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీని, ప్రతిపక్ష నాయకుడిని గుర్తించడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పడి 50 రోజులు గడుస్తున్నా, చంద్రబాబు ఇన్ని భయాలతో పరిపాలన చేస్తున్నాడు. అచ్చం శిశుపాలుడి పాపాల మాదిరిగా, చంద్రబాబునాయుడి పాపాలు కూడా పండే రోజు వేగంగా దగ్గర్లోనే ఉందని హెచ్చరించారు.

### దేశం దృష్టికి చంద్రబాబు అరాచకాలు


నాతో మా పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మల్సీలు, ముఖ్యనాయకులు ఢిల్లీకి వెళ్తున్నామని జగన్ ప్రకటించారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలన, హత్యా రాజకీయాలు, దౌర్జన్యాలు, దోపిడీని.. 24వ తేదీన, అక్కడ ఫోటో గ్యాలరీ.. ప్రొటెస్ట్ ద్వారా దేశం దృష్టికి, వివిధ పార్టీ నాయకుల దృష్టికి తీసుకువెళ్లబోతున్నామన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన పెట్టవలసిన అవసరాన్ని, పరిస్థితులను చెప్పబోతున్నామని.. మాతో కలిసి వచ్చే పార్టీలన్నింటినీ కలుపుకుని పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు.

## జోనల్ అధికారిగా పదోన్నతిపై వెల్లుచున్న శ్రీమతి విద్యా రాణి కి ఆత్మీయ వీడ్కోలు ఘనంగా సన్మానం




హసన్ పర్తి మండలం **జూలై 22 జనం రిపోర్టర్ :** వరంగల్ రీజియన్ పరిధిలోని స్వేరోస్ నెట్ వర్క్,స్వేరోస్ ఇంటర్ నేషనల్,ప్రగతిశీల తల్లితండ్రుల సంఘం ,స్వేరోస్ స్టూడెంట్ యూనియన్ ,ఫిట్ ఇండియా ఫౌండేషన్ స్వేరో సర్కిల్ ఆధ్వర్యంలో సోమవారం రోజున మ:1-00 గంటలకు కార్యాలయం హనుమకొండ యందు ఎస్ విద్యా రాణిలి మేడం ఇన్ని రోజులు మన వరంగల్ గా అపారమైన సేవలు అందించి పదోన్నతిపై జోనల్ అధికారిగా యాదాద్రి జోనల్ కి బదిలీ పై వెళ్లినందున ఘనంగా ఆత్మీయ సత్కారం చేయడం జరిగింది ఈకార్యక్రమంలో చింత సదానందం,పుల్ల కిషన్, చాతల్ల సదానందం,మొట్ల మౌనిక,సింగాపురం అరవింద్,చల్లురి వేణు, బొట్ల నరేష్,సదానందం,బొట్ల మనోహర్,ఎల్తురి సాయి కుమార్,సి ఆర్ ఓ శ్రీనివాస్ స్వేరోస్ నెట్ వర్క్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రాచన్నగూడెం గ్రామంలో మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు



జీలుగుమిల్లి **జూలై 22 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం,రాచన్న గూడెం గ్రామంలో 1వ వార్డు లో గత మూడు రోజులుగా నీళ్ళు రావడంలేదు పంచాయతీ సిబ్బందికి చెప్పిన పట్టించుకోవడం లేదు వాటర్ ట్యాంక్ క్లీనింగ్ లేదు ఇదిగో చేస్తాం అదిగో చేస్తామని కాలయాపన చేస్తున్నారు వెంటనే జనసేన సైనికులు స్పందించి వెంటనే ట్యాంకర్ తో ప్రతీఇంటికి నీటిని అందజేయడం జరిగింది కావున అధికారులు స్పందించి వెంటనే వాటర్ ట్యాంక్ క్లీనింగ్ మంచినీటి సమస్య తీర్చాలని గ్రామస్తులు అంటున్నారు సమస్య పరిష్కరించని ఎడల ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామని గ్రామస్తులు కోరుకుంటున్నారు కార్యక్రమంలో గ్రామ పార్టీ ప్రెసిడెంట్ బోడపటి వెంకటేశ్వరరావు నట్టే మహి కొప్పుల కార్తీక్ బత్తుల ప్రశాంత్ గొడుగుల కిరణ్ కలకోటి చైతన్య పాల్గొన్నారు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# 2047 నాటికి వికసిత్ భారత్ పూర్తి చేసే బడ్జెట్ ప్రవేశపెడుతున్నాం : ప్రధాని మోదీ

2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యం పూర్తి చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆయన పార్లమెంటు వద్ద మీడియాతో మాట్లాడారు. సవాళ్లను ఎదుర్కొంటూ ముందుకెళ్తున్నామని తెలిపారు. తమ ప్రభుత్వం దేశం కోసం పోరాడుతోందని చెప్పారు. ఐదేళ్లు ప్రగతి కోసం పోరాడాలని, తర్వాత వచ్చే ఎన్నికల గురించి ఆలోచించాలని కూటమి నేతలకు మోదీ పిలుపునిచ్చారు. 'అమృత్ కాలానికి చెందిన బడ్జెట్ ఇది. 2047 నాటికి వికసిత్ భారత్ పూర్తి చేసే బడ్జెట్ ప్రవేశపెడుతున్నాం. సవాళ్లను ఎదుర్కొంటు ముందుకెళ్తున్నాం. మా ప్రభుత్వం దేశం కోసం పోరాడుతుంది. 2029 జనవరిలో ఎన్నికల్లో పోరాడదాం. సభలో మాట్లాడేందుకు వివిధ పార్టీల నుంచి వచ్చిన సభ్యులకు అవకాశం వస్తుంది. ఐదేళ్లు ప్రగతి కోసం పోరాడాలి.. తర్వాత వచ్చే ఎన్నికల గురించి ఆలోచించాలి.' అని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. మరోవైపు మరికాసేపట్లో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే సభ్యులంతా పార్లమెంటుకు చేరుకున్నారు.

# 6 రాష్ట్రాల్లో వానలు.. 9 రాష్ట్రాల్లో కరువు

## దేశంలో చిత్రమైన వాతావరణ పరిస్థితులు



న్యూఢిల్లీ, జూలై 21: దేశంలో ఈ ఏడాది చిత్రమైన వాతావరణం కనిపిస్తోంది. జూన్-జూలై మధ్యకాలంలో కొన్ని రాష్ట్రాల్లో అతివృష్టి, మరికొన్ని రాష్ట్రాల్లో అనావృష్టి ఏర్పడింది. ఉత్తరాది సహా 9 రాష్ట్రాల్లో లోటు వర్షపాతం నమోదుకాగా, తమిళనాడు సహా 6 ఆరు రాష్ట్రాల్లో కుంభవృష్టిగా వానలు కురుస్తున్నాయి. ఝార?ండ్, హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, హరియాణ, ఒడిశా, బిహార్ సహా తొమ్మిది రాష్ట్రాల్లో 20 నుంచి 49% మేరకు లోటు వర్షపాతం నమోదైంది. ఝార?ండ్‌లో అత్యధికంగా 49% లోటు వర్షపాతం నమోదైనట్టు అధికారులు తెలిపారు. అదేసమయంలో నాలుగు దక్షిణాది రాష్ట్రాలు సమా మొత్తం ఆరు రాష్ట్రాల్లో అత్యధిక వర్షాలు కురిసినట్టు తెలిపారు. జూన్ 1 నుంచి జూలై 20వ తేదీ వరకు అందిన సమాచారం మేరకు తమిళనాడులో సాధారణ వర్షాలకంటే 83 శాతం ఎక్కువగా కురిశాయి. ఇక, దేశవ్యాప్తంగా ఈ సీజన్‌లో 1% మేరకు లోటు వర్షపాతం నమోదైంది. వాయవ్య రాష్ట్రాల్లో 14%, తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లో 12% లోటు వర్షపాతం నమోదైనట్టు అధికారులు వివరించారు. పాంతాల వారీగా చూస్తే మధ్య భారతంలో లోటు తగ్గింది. దక్షిణాది రాష్ట్రాలలో ఇప్పటి వరకు సాధారణం కన్నా 26 శాతం లోటు వర్షపాతం నమోదైంది. దక్షిణాదిలో కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తున్న వర్షాలతో పరిస్థితి మెరుగుపడవచ్చని తెలిపింది. కాగా, వర్షాభావ పరిస్థితులతో పలు రాష్ట్రాల్లో కొత్త సాగు ప్రక్రియ ఇంకా ప్రారంభం కాలేదు.

# గవర్నర్ ప్రసంగం.. నల్ల కండువాలతో వైసీపీ నిరసన



ఏపీ అసెంబ్లీ నుంచి వైసీపీ సభ్యులు వాకౌట్ చేశారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తుండగా వైసీపీ ఎమ్మెల్యేలు నిరసనకు దిగారు. సేవ్ డెమోక్రసీ అంటూ కాసేపు నినాదాలు చేసిన వైసీపీ ఎమ్మెల్యేలు.. తర్వాత సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. అసెంబ్లీకి జగన్‌తో పాటు వైసీపీ ఎమ్మెల్యేలు నల్లకండువాలతో వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటూ స్లోగన్స్ ఇచ్చారు. హత్య రాజకీయాలు నశించాలంటూ నినాదాలు చేశారు. వైసీపీ సభ్యుల నిరసన మధ్య గవర్నర్ అబ్దుల్ నజీర్ ఉభయ సభలను ఉద్దేశించి తన ప్రసంగాన్ని కొనసాగించారు. అంతకుముందు నల్ల బ్యాడ్జీలు, నల్ల కండువాలతో నిరసన వ్యక్తం చేస్తూ వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీకి వచ్చారు. ఈ క్రమంలోనే అసెంబ్లీ గేటు వద్ద జగన్ సహా వైసీపీ ఎమ్మెల్యేల చేతుల్లో ఉన్న ప్లకార్డులను పోలీసులు లాక్కునే ప్రయత్నం చేశారు. ప్లకార్డులతో వచ్చిన వైసీపీ సభ్యులను పోలీసులు అడ్డుకున్నారు. పోలీసుల తీరుపై వైఎస్ జగన్ మండిపడ్డారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని అన్నారు. ప్రజా స్వామ్యాన్ని కాపాడటం ముఖ్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని, పోలీసుల వైఖరి అత్యంత దారుణంగా ఉందని జగన్ మండిపడ్డారు.

# విద్యార్థులకు అలర్ట్..

## నేడు ఈ జిల్లాల్లో పాఠశాలలకు సెలవు




బంగా ళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం క్రమంగా బలహీన పడుతున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. అల్పపీడనం కారణంగా ఏపీలో ఎడతెరిప లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా కోస్తాంధ్రలోని పలు జిల్లాల్లో చెరువులు, కాలువలు పొంగి పొర్లు తున్నాయి. ఈ నేపథ్యంలో విద్యాశాఖ కీలక ఆదేశాలు జారీ చేసింది. పలు జిల్లాల్లో నదులు పొంగిపొర్లు తుడటం..భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఆయా జిల్లాల కలెక్టర్లకు విద్యాసంస్థలకు సెలవు ప్రకటించాలని కోరింది. ఈ క్రమంలోనే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సోమవారం విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు కలెక్టర్ మహేశ్ కుమార్. గోదావరి నది ఉద్ధృతి దృష్ట్యా సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మరో జిల్లా అయిన అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఆ జిల్లాలో రెండురోజులపాటు సెలవు ప్రకటించినట్లు కలెక్టర్ దినేశ్ కుమార్ తెలిపారు. అటు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో కూడా సోమవారం పాఠశాలలకు సెలవు ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. పాడేరు డివిజన్ లో మాత్రం సోమవారం నుంచి విద్యాసంస్థలు కొనసాగుతాయి. భారీ వర్షాలు కొనసాగుతున్నట్లు మరికొన్ని జిల్లాలో కూడా విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవు ప్రకటించే ఛాన్స్ ఉంది.

# ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం

ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తున్నారు. కొత్తగా ఎన్నికైన సభ్యులకు గవర్నర్ ధన్యవాదాలు తెలిపారు. కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేశారు. విభజన వల్ల ఆంధ్రప్రదేశ్‌కు నష్టం ఏర్పడిందని.. ఆంధ్రప్రదేశ్ సమ్మిళిత అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు విజనరీ నాయకుడన్న గవర్నర్.. 2014లో ఏపీ అభివృద్ధికి చంద్రబాబు తీవ్రంగా కృషి చేశారని కొనియాడారు. 2014 నుంచి 2019 వరకు రాష్ట్రంలో పెట్టుబడుల వరద కొనసాగింది. అనేక సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకొచ్చాయి. రాజధాని నిర్మాణానికి చంద్రబాబు ఎంతో కృషిచేశారు. ఆ తర్వాత 2019లో వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. 2019 నుంచి రాష్ట్రంలో అన్ని రంగాలు నష్టాలు చవిచూశాయి. చంద్రబాబు హయాంలో వచ్చిన పెట్టుబడిదారులు వెనక్కి మళ్లారు. 2019 నుంచి 2024 మధ్య కాలంలో రాష్ట్రం అప్పుల ఊబిలోకి వెళ్లింది. అని గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. గవర్నర్ ప్రసంగం అనంతరం సభ వాయిదా పడనుంది.

# అసెంబ్లీలో ప్రవేశపెట్టదలచుకోని చంద్రబాబు



2024: ఏపీలో నేటి నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఆరంభం కానున్నాయి. అయిదు రోజుల పాటు కొనసాగనున్నాయి. పూర్తిస్థాయిలో బడ్జెట్ ప్రవేశపెట్టదలచుకోలేదు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలోని తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం. ఇప్పుడు కూడా ఓటాన్ అకౌంట్ బడ్జెట్ వైపే మొగ్గు చూపింది. మూడు నెలల కాలానికి సంబంధించి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. బడ్జెట్ ప్రతిపాదనలను ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సభకు సమర్పిస్తారు. రాష్ట్రంలో శాంతిభద్రతల అంశంపై చర్చించడానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టుబట్టనుంది. అసెంబ్లీ సమావేశాలకు సంబంధించిన పూర్తి సమాచారం ఎప్పటికప్పుడు లైవ్ అప్‌డేట్స్ మీకోసం..

# మళ్లీ రూ.300కి దిగజారిన అంబానీ..




భారతదేశపు అతిపెద్ద టెలికాం కంపెనీ రిలయన్స్ జియో 3 కొత్త ప్రీపెయిడ్ ప్లాన్‌లను ప్రారంభించింది. ఈ 3 ప్రీపెయిడ్ ప్లాన్‌లు డేటా, వాయిస్ కాల్‌లు మరియు వంటి సాధారణ ప్రయోజనాలతో పాటు అదనపు (ఓవర్-ది-టాప్) ప్రయోజనాలను అందిస్తాయి. ఇటీవల అమలు చేయబడిన టారిఫ్ పెంపుల తర్వాత తో కూడిన ప్రీపెయిడ్ ప్లాన్‌లు సేవ నుండి తీసివేయబడ్డాయి. ఇప్పుడు "అటువంటి ప్లాన్‌లు" కొత్త ధరలకు ప్రయోజనాలతో జియో యొక్క కొత్త ప్లాన్‌లు) తిరిగి ప్రవేశపెట్టబడ్డాయి. కొత్తగా జోడించిన ప్లాన్‌లు - రూ. 329, రూ. 949 మరియు రూ. 1049 ప్రీపెయిడ్ ప్లాన్‌లు. ఆసక్తికరంగా, కొన్ని రోజుల క్రితం వరకు డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్‌ను అందించే ప్రీపెయిడ్ ప్లాన్ జియో కింద లేదు. అయితే కొత్తగా ప్రవేశపెట్టిన ఈ 3 ప్లాన్‌లలో ఒకటి కేవలం దానిని అందిస్తుంది. ప్లాన్ ఏమిటి? రూ.329, రూ.949 మరియు రూ.1049 ప్రీపెయిడ్ ప్లాన్‌ల ప్రయోజనాలు ఏమిటి? వివరాలు ఇక్కడ ఉన్నాయి: రిలయన్స్ జియో రూ. 329 ప్రీపెయిడ్ ప్లాన్ ప్రయోజనాలు మరియు చెల్లుబాటు: జియో యొక్క రూ. 329 ప్రీపెయిడ్ ప్లాన్ 28 రోజుల సర్వీస్ వాలిడిటీతో వస్తుంది. ఈ ప్లాన్ కింద మీరు ప్రతిరోజూ డేటా, అపరిమిత వాయిస్ కాల్‌లు మరియు ప్రతిరోజూ 100 ఉచిత లను పొందుతారు. అదనంగా, ప్రో ప్రయోజనాలు కూడా అందుబాటులో ఉన్నాయి. ఈ ప్లాన్‌లో ఆఫర్ లేదు. రిలయన్స్ జియో రూ. 949 ప్రీపెయిడ్ ప్లాన్ ప్రయోజనాలు మరియు చెల్లుబాటు: జియో యొక్క రూ. 949 ప్రీపెయిడ్ ప్లాన్ 84 రోజుల సర్వీస్ వాలిడిటీతో వస్తుంది. ఈ ప్లాన్ కింద మీరు ప్రతిరోజూ 2 డేటా, అపరిమిత వాయిస్ కాల్‌లు మరియు ప్రతిరోజూ 100 ఉచిత లను పొందుతారు. ఈ ప్లాన్ డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ మొబైల్ సబ్‌స్క్రిప్షన్‌తో 90 రోజులు లేదా 3 నెలల పాటు వస్తుంది. ఈ ప్లాన్ జియో యొక్క 5 వెల్‌కమ్ ఆఫర్‌ను కూడా అందిస్తుంది. రిలయన్స్ జియో రూ. 1049 ప్రీపెయిడ్ ప్లాన్ ప్రయోజనాలు మరియు చెల్లుబాటు: జియో యొక్క రూ. 1049 ప్రీపెయిడ్ ప్లాన్ 84 రోజుల సర్వీస్ వాలిడిటీతో వస్తుంది. ఈ ప్లాన్ కింద మీరు ప్రతిరోజూ 2 డేటా, అపరిమిత వాయిస్ కాల్‌లు మరియు ప్రతిరోజూ 100 ఉచిత %వామీ%లను పొందుతారు. అదనంగా, మొబైల్ యాప్ ద్వారా మరియు సబ్‌స్క్రిప్షన్‌లు కూడా అందుబాటులో ఉన్నాయి. అన్‌లిమిటెడ్ ఆఫర్ కూడా ఈ ప్లాన్‌తో జత చేయబడింది. 3 జూలై 2024 నుండి ధరల పెంపు అమలులోకి వచ్చిన తర్వాత, రూ.179 యొక్క ప్రాథమిక ప్లాన్ రూ.199తో రీఛార్జ్ చేయడానికి అందుబాటులో ఉంటుంది. అదేవిధంగా రూ.455 రీచార్జ్ రూ.509గా, రూ.1799 రీచార్జ్ రూ.1999గా, రూ.265 రీచార్జ్ రూ.299గా, రూ.299 రీచార్జ్ రూ.349గా, రూ.359 రీచార్జ్ రూ.409గా, రూ.19గా మారుతుంది. రీచార్జికి రూ.22, రూ.29 నుంచి రూ.33, రూ.65 నుంచి రూ.77కి పెంచారు. జియో యొక్క ప్రధాన పోటీదారు భారతీ ఎయిర్‌టెల్ ప్రీపెయిడ్ ప్లాన్‌లపై ధరల పెంపుదలకు సంబంధించి, రూ. 265 రీఛార్జ్ రూ. 299, రూ. 299 రీఛార్జ్ రూ. 349, రూ. 359 రీఛార్జ్ రూ. 409, రూ. 399 రీఛార్జ్ రూ. 449 మరియు రూ. 265 రీఛార్జ్ రూ.299, రూ.299 రీఛార్జ్ రూ.349, రూ.359 రీఛార్జ్ రూ.409, రూ.399 రీఛార్జ్ రూ.449. ఇది కాకుండా రూ.479 రీఛార్జ్ రూ.579, రూ.549 రీఛార్జ్ రూ.649, రూ.719 రీఛార్జ్ రూ.859, రూ.839 రీఛార్జ్ రూ.979, రూ.2999 రీఛార్జ్ రూ.3599 మరియు రూ. 19 రీఛార్జ్ రూ.22కి, రూ.29 రీఛార్జ్ రూ.33కి, చివరగా రూ.65 రీఛార్జ్ రూ.77కి పెరిగింది.

# శ్రావణమాసంలో సరికొత్త టూర్ ప్యాకేజ్.



శ్రావణమాసం హిందువులకు ఎంతో ముఖ్యమైంది. వ్రతాలు, పూజలు అంటూ నిత్యం బిజీగా ఉంటారు. ఈ మాసంలో దేశంలోని ప్రముఖ దేవాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడుతుంటాయి. అయితే కొంతమంది భక్తులు దేశంలో ఉన్న ప్రముఖ దేవాలయాలను దర్శించుకోవాలని ప్లాన్ చేస్తుంటారు. అలాంటి వారికోసం బంపర్ ప్యాకేజీని తీసుకువచ్చింది. తక్కువ ఛార్జీతో ప్రముఖ దేవాలయాలన్నీ దర్శించుకోవచ్చు. ఈ ప్యాకేజీ పూర్తి వివరాలు తెలుసుకుందాం. భారత్ గౌరవ్ టూరిస్ట్ ట్రైన్ ద్వారా శ్రావణం స్పెషల్ దివ్య దక్షిణ యాత్ర విత్ జ్యోతిర్లింగ పేరుతో ఈ ప్యాకేజిని అందుబాటులోకి తీసుకువచ్చింది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి కూడా ఈ రైలు ప్రయాణిస్తుందని తెలిపింది. సికింద్రాబాద్ నుంచి కాజీపేట్, వరంగల్, ఖమ్మం, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట మీదుగా ప్రయాణిస్తుంది. ఈ స్టేషన్లలో రైలు ఎక్కొచ్చు.యాత్ర ముగిసిన తర్వాత ఈ రైల్వేస్టేషన్లలో దిగవచ్చు. ఈ టూర్ ప్యాకేజీ మొత్తం ఎనిమిది రాత్రిళ్లు, 9 పగళ్లు సాగుతుంది. - మొదటి రోజు సికింద్రాబాద్ నుంచి మధ్యాహ్నం 12గంటలకు భారత్ గౌరవ్ టూరిస్టు రైలు ప్రారంభం అవుతుంది. కాజీపేట్, వరంగల్, ఖమ్మం, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట మీదుగా రెండో రోజు ఉదయం 7 గంటలకు తిరువణ్ణామలై రైల్వేస్టేషన్? కు చేరుకుంటారు. అక్కడి నుంచి ముందుగానే బుక్ చేసిన హోటల్ తీసుకువెళ్తారు. అనంతరం అరుణాచలం దర్శించుకుంటారు. ఆ తర్వాత రైల్వే స్టేషన్ కు వచ్చి కుదాల్ నగర్ కు ప్రయాణం అవుతారు. -3వ రోజు ఉదయం కుదాల్ నగర్ చేరుకుని ..అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా రామేశ్వరం చేరుకుంటారు. అక్కడ స్థానికంగా ఉన్న దేవాలయాలను దర్శించుకుని సాయంత్రం హోటల్ కు వచ్చి అక్కడే భోజనం చేసి నిద్రిస్తారు. -4వ రోజు మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత రామేశ్వరం నుంచి బస్సు ప్రయాణం ద్వారా మదురై వెళ్తారు. సాయంత్రం మీనాక్షి అమ్మన్ ఆలయాన్ని దర్శించుకుంటారు. అనంతరం కుందాల్ నగర్ రైల్వే స్టేషన్ కు చేరకుంటారు. అక్కడి నుంచి కన్యాకుమారికి ప్రయాణం -5వరోజు ఉదయం కొచ్చువేలి స్టేషన్ కు చేరుతారు. అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా కన్యాకుమారి చేరుకుంటారు. అనంతరం రాక్? మెమోరియల్?, గాంధీ మండపం, సూర్యాస్తమయం సందర్శిస్తారు. తిరిగి హోటల్?కు చేరుకుని భోజనం ముగించి ఆ రాత్రికి కన్యాకుమారిలో స్టే చేస్తారు. -6వ రోజు ఉదయం రోడ్డు మార్గం ద్వారా త్రివేండ్రం వెళ్తారు.పద్మనాభ స్వామి ఆలయం దర్శించుకుని.. బీచ్?లో ఎంజాయ్? చేస్తారు. అక్కడి నుంచి కొచ్చువేలి స్టేషన్?కు చేరుకుంటారు. అనంతరం తి ం ు చి ంా ు ్లి బయలుదేరుతారు. -7వ రోజు ఉదయం తిరుచిరాపల్లి చేరుకుని మధ్యాహ్నం భోజనం తర్వాత తంజావూర్? వెళ్తారు. అక్కడ బృహదీశ్వర ఆలయాన్ని దర్శించుకుని.. అక్కడి నుంచి తంజావూర్? రైల్వే స్టేషన్?కు చేరుకుని ...అక్కడి నుంచి సికింద్రాబాద్?కు స్టార్ట్? అవుతారు. -8వ రోజు రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, తెనాలి, విజయవాడ, ఖమ్మం, వరంగల్?, కాజీపేట మీదుగా 9వ రోజు ఉదయం 2.30 గంటలకు సికింద్రాబాద్ చేరుకోవడంతో దివ్య దర్శన యాత్ర పూర్తవుతుంది.

ప్యాకేజీ ధరలు చూస్తే..

ఎకానమీ: పెద్దలకు రూ.14,250, 5 నుంచి 11ఏండ్ల పిల్లలకు రూ.13,250 స్టాండర్డ్?: పెద్దలకు రూ.21,900, 5 నుంచి 11 ఏండ్ల పిల్లలకు రూ.20,700. కంఫర్ట్?: పెద్దలకు రూ.28,450, 5 నుంచి 11 ఏండ్ల పిల్లలకు రూ.27,010గా ప్రస్తుతం ఈ టూర్? ఆగష్టు 4వ తేదీన ప్రారంభం: ఉదయం టీ, టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజనం రైల్వే సిబ్బంది చూసుకుంటారు. - ప్యాకేజ్?ను బట్టి ప్రయాణానికి ఏసీ లేదా నాన్? ఏసీ వెహికిల్. టూరిస్టులకు ట్రావెల్ ఇన్సూరెన్స్ ఉంటుంది.

# మొదటి ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహిస్తున్న గోదావరి



భద్రాచలం: భద్రాచలం వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తున్నది. ఎగువ నుంచి భారీగా వరద వస్తుండటంతో మొదటి ప్రమాద హెచ్చరికను దాటి ఉరుకులు పెడుతున్నది. సోమవారం ఉదయం 46.80 అడుగులకు చేరింది. మరో రెండు అడుగులు దాటితే రెండో ప్రమాద హెచ్చరిక జారీచేయనున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు. ఆదివారం రాత్రి భద్రాచలం వద్ద గోదావరి ప్రవాహం 44 అడుగులు దాటడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీచేసిన విషయం తెలిసిందే. అయితే ఎగువన ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో నది ఉగ్రరూపం దాల్చింది. సోమవారం నదీ ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉన్నదని అధికారులు వెల్లడించారు. అదేవిధంగా ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం రామన్నగూడెం పుష్కర ఘాట్ వద్ద గోదారమ్మ మొదటి ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహిస్తున్నది. మొదటి ప్రమాద హెచ్చరిక 14.830 మీటర్లు కాగా, ప్రస్తుతం 15.130 మీటర్లు వుంది. ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రతగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. భద్రాద్రి జిల్లాలో ఉన్న రెండు ప్రాజెక్టులకు వరద నీరు చేరింది. కిన్నెరసానిలో 16 వేల క్యూసెక్కుల నీటిని బయటకు వదలిపెట్టారు. 407 అడుగుల నీటి సామర్థ్యానికి గాను ప్రస్తుతం 403.30 అడుగులు నీటిమట్టం ఉంది. సాయంత్రానికి ఆరు గేట్లు ఎత్తివేశారు. చర్ల మండలం తాలిపేరు ప్రాజెక్టులో మొత్తం 25 గేట్లను ఎత్తి 92,121 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. గోదావరి వరద ప్రభావం వల్ల అక్కడ ఈతవాగు పొంగడంతో గుంపల్లి చర్ల గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం కలిగింది. పర్ణశాలలో సీతవాగు పొంగి ప్రవ హిస్తోంది. దుమ్ముగూడెం మండలంలో గుబ్బలమంగి ప్రాజెక్టులో భారీగా వరదనీరు చేరడంతో సున్నంబట్టి, కాశీనగరం గ్రామాలు జలదిగ్బంధంలో ఉన్నాయి. దీంతో అధికారులు అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు.

# పెరుగుతున్న ప్రజా సమస్యలు లభించని పరిష్కారాలు

**- వాస్తవ చిత్రాన్ని ప్రతిబింబించని ఆర్థిక సర్వేలు**

**- ఫీల్ గుడ్ అంటూ పాలకుల కాలక్షేపం**

**- చేదు అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకోని ప్రభుత్వం**

**- విధాన మార్పులు తప్పవంటున్న ఆర్థిక నిపుణులు**

కేంద్రంలో అధికారాన్ని చేపట్టిన ఎన్డీఏ ప్రభుత్వం ఈ నెల 23న పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టబోతోంది. గత బీజేపీ ప్రభుత్వం ఫిబ్రవరి 1న మధ్యంతర బడ్జెట్ను సమర్పించిన విషయం తెలిసిందే. బడ్జెట్ సమర్పణకు ముందు గత సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది. గత సంవత్సరం ఆర్థిక వ్యవస్థ పనితీరు ఎలా ఉంది, రాబోయే కాలంలో ఎలాంటి సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుంది అనే అంశాలను అందులో పొందుపరుస్తారు. ప్రభుత్వం తీసుకోబోయే దిద్దుబాటు చర్యలను ఈ సర్వే సూచిస్తుంది. అయితే ప్రభుత్వం గత అనుభవాల నుంచి ఎలాంటి పాఠాలు నేర్చుకోవడం లేదని, దిద్దుబాటు చర్యల ఊసే ఉండడం లేదని ఇటీవలి అనుభవాలు చెబుతున్నాయి. న్యూఢిల్లీ :ప్రభుత్వ రాజకీయ నిర్ణయాలు ప్రజల అవసరాలకు భిన్నంగా ఉంటాయి. బడ్జెట్ చాలా మందికి కొరుకుడు పడని పత్రాల సమాహారం. అది ఓ అంకెల గారడీ. ప్రజాకర్షణ పథకాల ప్రకటనతో నిండి ఉంటుంది. అయినప్పటికీ ప్రజా సమస్యలు యథావిధిగా అపరిష్కృతంగా ఉంటూనే ఉంటాయి. అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అంతా భేషుగ్గా ఉన్నదని, ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని ప్రభుత్వం అందులో చెప్పుకుంటుంది. బడ్జెట్లో బయటపెట్టే సమాచారం కూడా పరిమితమైనదే. ముందుగానే ఎంపిక చేసుకొని దానిని బడ్జెట్లో పొందుపరుస్తారు. పూర్తి చిత్రం బయటపడదు కాబట్టి ఆర్థిక వ్యవస్థ వాస్తవ పరిస్థితిని తెలుసుకోవడానికి విశ్లేషకులు ఇతర అంశాలను కూడా పరిశీలిస్తారు. ప్రభుత్వ అనుకూల ఆర్థికవేత్తలు బడ్జెట్ను పొగుడుతుంటే విమర్శకులు వాస్తవ చిత్రాన్ని ఆవిష్కరించే ప్రయత్నం చేస్తారు.

## 2011 లెక్కలే ప్రామాణికం

బడ్జెట్లో రెండు ప్రధానాంశాలు ఉన్నాయి. మొదటిది కీలక సమాచారం బయటపెట్టకపోవడం. రెండోది అందించిన సమాచారం కూడా అవాస్తవాలతో కూడుకోవడం. ఉదాహరణకు 2021లో జనగణన చేయాల్సి ఉంది. కోవిడ్ తర్వాత పలు దేశాలు జనాభా లెక్కలు సేకరించినప్పటికీ మన ప్రభుత్వం ఆ ప్రక్రియను ఇంకా ప్రారంభించనే లేదు. పలు సర్వేల నిర్వహణ, సమాచార సేకరణ కోసం జనగణన అవసరమవుతుంది. ఇప్పుడు అన్నింటికీ 2011 లెక్కలనే ప్రామాణికంగా తీసుకుంటున్నారు. అయితే అప్పటి నుండి దేశంలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. కాబట్టి ఫలితాలు 2024 పరిస్థితిని ప్రతిబింబించవు. ఉపాధి, వ్యవసాయోత్పత్తి, అసంఘటిత రంగం, పేదరికం, అసమానతలు వంటి అంశాలకు సంబంధించిన సమాచారాన్ని వక్రీకరించి చూపుతున్నారు.

## దిగజారిన ర్యాంకింగులు

స్టాక్ మార్కెట్ మదింపులు రికార్డు స్థాయిలో ఉండడాన్ని చూస్తుంటే కోవిడ్ తర్వాత సంఘటిత రంగం ఎలా కోలుకున్నదీ అవగతమవుతుంది. ఇది ఆర్థిక వ్యవస్థ పటిష్టతకు సూచిక అని ప్రభుత్వం చెబుతోంది. విదేశీ మదుపరులు కూడా సంఘటిత రంగంలోనే పెట్టుబడులు పెడుతున్నారు. అసంఘటిత రంగంపై వారికి ఆసక్తి లేదు. ఇక్కడ ఓ విషయాన్ని గమనించాల్సి ఉంది. నిరుద్యోగం, వినియోగంపై జాతీయ సమాచారాన్ని ఇవ్వడానికి నిరాకరించడమే కాదు ఆకలి, పత్రికా స్వేచ్ఛ, మత స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం వంటి విషయాలలో అంతర్జాతీయ సూచికలు ప్రతికూలంగా ఉన్నప్పటికీ దానిని అంగీకరించేందుకు ప్రభుత్వం తిరస్కరిస్తోంది. అంతర్జాతీయ ర్యాంకింగులు వంద శాతం కచ్చితమైనవి కాకపోయినప్పటికీ దిగజారుతున్న మన స్థాయిని ప్రతిబింబిస్తున్నాయి. కొన్ని సూచికలలో ఇతర దేశాల కంటే మన దేశం పనితీరు దారుణంగా ఉంది. గత దశాబ్ద కాలంలో పత్రికా స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం క్షీణించాయి. పాలకుల నిరంకుశత్వం కారణంగా మతపరమైన వేధింపులు పెరిగిపోయాయి. ప్రతిపక్షాలపై దాడి చేసేందుకు దర్యాప్తు సంస్థలను ఓ పథకం ప్రకారం ఉపయోగించుకుంటున్నారు.

## పాఠాలు నేర్వని ప్రభుత్వం

సార్వత్రిక ఎన్నికల తర్వాత ప్రభుత్వం తొలిసారి ఆర్థిక సర్వేను ప్రవేశపెడుతోంది. ఎన్నికల్లో ఎదురైన ఎదురు దెబ్బల నుండి పాలకులు గుణపాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం ఉంది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించి వాటిని పరిష్కరించడానికి విధానాలలో మార్పులు చేసుకోవాలని ఆర్థిక నిపుణులు సూచించారు. ఈ నేపథ్యంలో గత ఐదు సంవత్సరాల వాస్తవ చిత్రాన్ని ఆర్థిక సర్వే ప్రజల ముందు ఉంచాలి. లోక్సభ ఎన్నికల్లో ప్రజలు అధికార పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయడానికి పెరుగుతున్న ఆర్థిక అశాంతి మాత్రమే కారణం కాదు. ప్రజల వ్యతిరేకతకు నేపథ్యం కూడా కారణమే. ఒకవేళ అంతా బాగుంది అని ఆర్థిక సర్వేలో ప్రభుత్వం చెప్పుకుంటే విధానాల్లో మౌలిక మార్పులు చేయాల్సిన అవసరం ఉండదు. ప్రజా సమస్యలు అలాగే ఉంటాయి. 'ఒకే దేశం ఒకే ఎన్నిక' విధానానికి ప్రభుత్వం స్పష్టి చెబితే మంచిది.

# సివిల్ సర్వీసుల్లో దివ్యాంగ కోటా ఎందుకు?..




హైదరాబాద్, సివిల్ సర్వీస్ ఉద్యోగాల్లో దివ్యాంగ కోటా ఎందుకు? ఇతర విభాగాల్లోని టెక్నికల్, ఆర్అండ్డీ, డెస్క్ జాబ్లు సరిపోతాయని రాష్ట్ర ఆర్థిక సంఘం కార్యదర్శి, సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ అభిప్రాయపడ్డారు. ఆదివారం ఎక్స్ వేదికగా చేసిన పోస్టులో ఈ విషయాన్ని వెల్లడించారు. దివ్యాంగులకు సివిల్ సర్వీస్ బాధ్యతలు సక్రమంగా నిర్వహించే సామర్థ్యం లేదని తెలిపారు. దివ్యాంగులంటే తనకు అపారమైన గౌరవం ఉన్నదని చెప్పారు. ఏదైనా విమానయాన సంస్థ పైలట్గా దివ్యాంగులను నియమిస్తుందా? ఒక దివ్యాంగ సర్జన్ వైద్యం చేస్తానంటే మీరు నమ్ముతారా? ఏఐఎస్ (ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్) ఉద్యోగం అంటేనే క్షేత్రస్థాయి పర్యటనలు, గంటలపాటు నిలబడటం, తమ వద్దకు వచ్చే ప్రజల సమస్యలను సావధానంగా వింటూ ఉండాల్సి ఉంటుంది. ఇందుకు శారీరకంగా దృఢంగా ఉండాలి. అలాంటి ఉద్యోగాల్లో దివ్యాంగ కోటా ఎందుకు?' అని ఆమె ప్రశ్నించారు. ఆర్మీ మాదిరిగానే ఏఐఎస్ది కూడా 'ఫీల్డ్ జాబ్' అని పేర్కొన్నారు. ఇది తెలివికి సంబంధించిన ఉద్యోగం మాత్రమే కాదని, విరివిగా పర్యటిస్తూ, ప్రభుత్వ పథకాలను అమలు చేస్తూ, ప్రజాసమస్యలను పరిష్కరించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ ఉద్యోగ బాధ్యతల గురించి తనకు పూర్తిగా అవగాహన ఉన్నది కాబట్టే ఈ వ్యాఖ్యలు చేస్తున్నట్టు చెప్పారు.

# అవినీతిపై ప్రశ్నిస్తే.. అభివృద్ధిని అడ్డుకుంటారా?




కోల్సిటీ, జూలై 21: 'ప్రజా పాలన అంటే ఇదేనా? నగర పాలక సంస్థ మేయర్ ఆచూకీ తెలిస్తే జర చెప్పండి.. కార్పొరేషన్లో అవినీతిని ప్రశ్నించినందుకు మా డివిజన్లో అభివృద్ధిని అడ్డుకుంటారా? ప్రజాప్రతినిధికే విలువ లేని ఈ పాలనలో ప్రజలకు విలువ ఇస్తారా?' అంటూ పెద్దపల్లి జిల్లా రామగుండం 25వ డివిజన్ మహిళా కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు ఆగ్రహం వ్యక్తంచేశారు. మేయర్, అధికారుల తీరును నిరసిస్తూ ఆదివారం రామగుండంలో బురద నీటిలో బైఠాయించి నిరసన తెలిపారు. వర్షాన్ని సైతం లెక్కచేయక నడి రోడ్డుపై వరద నీటిలో కూర్చుని నినదించారు. తమ డివిజన్ పరిధిలో అభివృద్ధికి ఉద్దేశపూరితంగా నిధులు కేటాయించడం లేదని ఆరోపించారు. రెండేండ్ల క్రితం డివిజన్లోని పద్మావతి కాలనీలో రోడ్డు నిర్మాణం కోసం టెండర్ పిలిచారని, ఆ పనులు ప్రారంభించి మొదట్లోనే నిలిపివేశారని అన్నారు. 'ఇదేమిటని అడిగితే.. మీ డివిజన్లో రోడ్డు వేయొద్దని ఆదేశాలు వచ్చాయి' అని అధికారులు చెబుతున్నారని పేర్కొన్నారు. దీనితో డివిజన్లో గుంతల రోడ్డు వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయనీ, కార్పొరేషన్కు ఈ డివిజన్ నుంచే అత్యధికంగా ఎల్ఆర్ఎస్ నిధులు వస్తున్నా అధికారులు కావాలనే నిధులు ఇవ్వడం లేదని మండిపడ్డారు. తమ డివిజన్లో అభివృద్ధి పనులు చేపట్టకపోతే కలెక్టరేట్ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

# 18వసారి.. ఢిల్లీకి వెళ్లిన సీఎం రేవంత్రెడ్డి



హైదరాబాద్, : సీఎం రేవంత్రెడ్డి ఆదివారం ఢిల్లీకి వెళ్లారు. రెండు రోజుల పర్యటన తర్వాత సోమవారం రాత్రికి తిరిగి వచ్చే అవకాశం ఉన్నది. రెండు రోజుల పర్యటన తర్వాత సోమవారం రాత్రికి తిరిగి వచ్చే అవకాశం ఉన్నది. రేవంత్రెడ్డి సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఢిల్లీలో పర్యటించటం ఇది 18వ సారి. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శనివారం రాత్రే ఢిల్లీకి వెళ్లారు. వీరిద్దరూ రెండు రోజులపాటు కాంగ్రెస్ అధిష్ఠాన పెద్దలతో పలు అంశాలపై చర్చించనున్నారు. రుణమాఫీ నేపథ్యంలో వరంగల్లో నిర్వహించనున్న సభకు ఆ పార్టీ అగ్రనేత రాహుల్గాంధీని ఆహ్వానించనున్నారు. క్యాబినెట్ విస్తరణపైనా మరోసారి చర్చించనున్నట్టు తెలిసింది. ఆషాఢ మాసం ముగుస్తున్న నేపథ్యంలో మరోసారి క్యాబినెట్ విస్తరణపై ఒత్తిడి తేనున్నారు. కొత్తగా బీఆర్ఎస్ నుంచి వచ్చే ఎమ్మెల్యేలకు 3వ పేజీలో

మంత్రి పదవులు ఇవ్వటంపై స్పష్టత కోరే అవకాశం ఉన్నది.

కాంగ్రెస్ బీ ఫారంపై గెలిచిన వారికే మంత్రి పదవులు ఇస్తామని సీఎం చెప్తున్నా.. జంపింగ్ నేతలకు అవకాశం ఇవ్వాలని అధిష్ఠానం భావిస్తున్నట్టు తెలుస్తున్నది. దీంతో ఎవరెవరు వచ్చారు? ఇంకా ఎవరెవరు టచ్లో ఉన్నారు? మంత్రి పదవుల హామీ ఎవరెవరికి? ఏ ప్రాతిపదికన పదవులు కట్టబెట్టాలి? వంటి అంశాలపై కసరత్తు చేయనున్నట్టు సమాచారం. దీంతోపాటు పీసీసీ అధ్యక్షుడి ఎంపికకు సస్పెన్స్ను తెరదించాలని సీఎం, డిప్యూటీ సీఎం అధిష్ఠానాన్ని కోరనున్నట్టు తెలిసింది. పార్టీ అధ్యక్షుడిని ప్రకటించేందుకు ఇంత సమయం తీసుకోవటంపై పార్టీలో, ప్రజల్లో అసంతృప్తి చెలరేగుతున్న విషయాన్ని పెద్దల దృష్టికి తీసుకెళ్లనున్నట్టు సమాచారం. రాబోయే స్థానిక ఎన్నికలకు పార్టీని సన్నద్ధం చేయాలంటే అత్యవసరంగా అధ్యక్షుడిని ప్రకటించాలని పట్టుబట్టనున్నట్టు తెలిసింది. వీటితోపాటు రాష్ట్ర బడ్జెట్ సమావేశాలపైనా చర్చించనున్నట్టు తెలిసింది. సమావేశాల నిర్వహణ సందర్భంగా ఎమ్మెల్యేల చేరికను సమర్థించుకోవడం, ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టడంపై చర్చించనున్నట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

# మీర్పేట గడ్డ.. బీఆర్ఎస్ అడ్డా

## అవిశ్వాసంలో నెగ్గిన మేయర్, డిప్యూటీ మేయర్లకు ఎమ్మెల్యే ప్రశంసలు



బడంగ్పేట్, జూలై 21 : మహేశ్వరం నియోజకవర్గం పరిధి మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ అధికార పక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంలో నెగ్గి మరోమారు మీర్పేట గడ్డ బీఆర్ఎస్ అడ్డా అని నిరూపించిన మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు జిల్లెలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డిని ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం కష్టపడి, పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. అవిశ్వాసంలో గెలిచి పార్టీ పేరును ఉన్నత స్థానంలో నిలిపిన మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లను, నాయకులను శాలువాతో సన్మానించారు. ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేస్తూ ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని సూచించారు


# రేపు బాండ్ల వేలం..

## రాష్ట్రం అప్పు మరో 3 వేల కోట్లు



హైదరాబాద్, జూలై 21 : రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మారుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. మరో రూ.3 వేల కోట్ల అప్పు తీసుకోవడానికి సిద్ధమైంది. మరో రూ.3 వేల కోట్ల అప్పు తీసుకోవడానికి సిద్ధమైంది. రూ.1,000 కోట్ల విలువైన మూడు బాండ్లను ఆర్బీఐ వద్ద వేలానికి పెట్టింది. 13 ఏండ్లు, 16 ఏండ్లు, 18 ఏండ్ల కాలపరిమితితో రాష్ట్ర ఆర్థికశాఖ ఈ బాండ్లను జారీచేసింది. వీటిని ఈ నెల 23న వేలం వేయనున్నట్టు ఆర్బీఐ వెల్లడించింది. అనంతరం ఆ మొత్తం రాష్ట్ర ఖజానాకు చేరనున్నది. దీంతో ఈ నెలలో రేవంత్రెడ్డి సర్కారు చేసిన అప్పు రూ.7 వేల కోట్లకు, గత 8 నెలల్లో తెచ్చిన అప్పు రూ.35 వేల కోట్లకు చేరనున్నది. ఈ నెలలో టీజీఐఐసీ ద్వారా రూ.2 వేల కోట్లు, 16న మరో రూ.2 వేల కోట్ల రుణం తీసుకున్న రేవంత్ ప్రభుత్వం.. ప్రతి నెలా ఆర్బీఐ నుంచి రూ.5 నుంచి 6 వేల కోట్ల అప్పులు తీసుకుంటున్నది. జూలై, ఆగస్టు నెలల్లో బాండ్ల విక్రయించడం ద్వారా రూ.15 వేల కోట్ల నుం చి రూ.18 వేల కోట్ల వరకు రుణాలు తీసుకునే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తున్నది. కానీ, కాంగ్రె స్ ప్రభుత్వం ఇన్ని అప్పులు చేసినా రాష్ట్రంలో కనీసం ఒక్క భారీ ప్రాజెక్టునుగానీ, ప్రజల జీవితాలను మార్చే కొత్త పథకాన్నిగానీ అమలు చేయకపోవడం గమనార్హం.


# కాంగ్రెస్ సర్కారుపై అసహనం..



హైదరాబాద్, రాష్ట్రంలో వరుసగా చోటుచేసుకుంటున్న పరిణామాలపై అన్ని వర్గాల ప్రజల్లోనూ అసహనం వ్యక్తమవుతున్నది. ఆదరాబాదరాగా నిర్ణయాలు తీసుకుంటున్న ప్రభుత్వం.. ప్రజల నుంచి వ్యతిరేకత రాగానే వెనక్కి తీసుకోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనికితోడు ముఖ్యమంత్రి నుంచి మంత్రుల వరకు ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా వ్యవహరించడంపైనా ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. సీఎం రేవంత్రెడ్డి సహా పలువురికి పాలనా అనుభవం లేకపోవడం, కీలక నిర్ణయాల్లో సైతం తడబాటు వంటివి కాంగ్రెస్ ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నాయని స్వయంగా పార్టీలోనే చర్చించుకుంటున్నారు. ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి రుణమాఫీ వరకు పథకాల అమలులో సీఎం రేవంత్ అనుసరించిన తీరు కూడా విమర్శలకు కారణం అవుతున్నది. ఇటీవల ఒక సామాజిక వర్గంపై రేవంత్ అంతులేని ప్రశంసలు కురిపించడంపైనా విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి తెలంగాణ సంస్కృతిని అవహేళన చేస్తూ ఒక సామాజికవర్గాన్ని కీర్తించటం తమకే నచ్చలేదని కాంగ్రెస్ నేతలే విమర్శిస్తున్నారు. శాఖల మధ్య, మంత్రులు, అధికారులకు మధ్య కొరవడిన సమన్వయ లోపంతో సాధారణ ప్రజానీకం ఇబ్బందులకు గురవుతున్నది. ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దటంతోపాటు పదేండ్లపాటు కేసీఆర్ తెలంగాణ ప్రతిష్ఠను పెంచటమే కాకుండా అన్ని వర్గాలకు ఆమోదయోగ్యుడైన పాలకుడిగా పేరు తెచ్చుకున్నారని, ఈ క్రమంలో కేసీఆర్ మార్క్ను పాలనలో చూపాలంటే అంతకన్నా ఎక్కువ పరిణితితో వ్యవహరించాల్సిందిపోయి పేలవంగా వ్యవహరిస్తున్నారన్న అభిప్రాయం నెలకొన్నది. ఇటీవల జరిగిన కలెక్టర్ల సమావేశంలో సీఎం, మంత్రులు, ఆయా శాఖల అధికారుల మధ్య లోపించిన సమన్వయమే అందుకు నిదర్శనమని చెప్తున్నారు. సీఎంకు పాలనా పరమైన అనుభరాహిత్యం ఉన్నదనే విషయాన్ని గ్రహించిన అధికారులు క్షేత్రస్థాయిలో నెలకొన్న పరిస్థితులకు భిన్నమైన విషయాలను ప్రభుత్వానికి నివేదించటం వల్లే ఇటీవల తాము తీసుకున్న నిర్ణయాలు బెడిసికొడుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పటిష్ట కసరత్తు చేయకుండా ఆగమేఘాలపై రైతురుణమాఫీని రూ. 2 లక్షలకు బదులు రూ. లక్షతో ప్రారంభించటం రైతాంగంలో తీవ్ర వ్యతిరేకతకు కారణమైంది. గ్రూప్ 2 పరీక్షను ఉద్యోగార్థులు కోరగానే వాయిదా వేస్తేపోయేదని, తరువాత వేసినా ఫలితం లేకుండాపోయిందని అంటున్నారు. రుణమాఫీకి రేషన్కార్డు నిబంధన, సంక్షేమ పథకాల విషయంలో సర్వే చేస్తున్నామని ప్రకటించి తీరా విమర్శలు వెల్లువెత్తడంతో ఆపేయాలని ఉత్తర్వులు ఇవ్వడం వంటి అనేక అంశాల్లో ప్రభుత్వం తొలుత నిర్ణయం తీసుకుని తర్వాత వాయిదా వేయడమో, రద్దు చేయడమో చేస్తున్నారు. దీంతో ప్రజలు కేసీఆర్ పాలనను గుర్తుచేసుకుంటున్నారు. రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితి ఒకటి వస్తుందని అనుకోలేదని వాపోతున్నారు.

# విదేశీ విద్యానిధి ఎప్పుడు?..

## విద్యాభ్యాసం ముగుస్తున్నా అందని ఆర్థిక సాయం!



హైదరాబాద్, జూలై 21 : విదేశీ విద్యానిధి కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు స్కాలర్షిప్ ఎప్పుడు అందుతుందా? అని ఎదురుచూస్తున్నారు. అసలు వస్తుందా? రాదా? ప్రభుత్వం ఇస్తుందా? ఇవ్వదా? అని ఆందోళనకు గురవుతున్నారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తయి 7 నెలలు గడుస్తున్నా, విదేశాల్లో అభ్యాసం పూర్తయ్యేందుకు సమయం దగ్గరపడుతున్నా తుది జాబితాపై ఇప్పటికీ అతీగతీ లేకుండాపోవడమే ఇందుకు కారణం. మరోవైపు స్కాలర్షిప్పై ఆశతో అప్పులు చేసి తమ పిల్లలను విదేశీవిద్య కోసం పంపిన తల్లిదండ్రులు సైతం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. తుది జాబితా ఎప్పుడు ప్రకటిస్తారని బీసీ సంక్షేమశాఖ అధికారులను అడిగితే.. ప్రభుత్వం నుంచి ఇంకా కొత్త మార్గదర్శకాలు రాలేదని, అవి వచ్చే వరకూ ఏమీ చేయలేమని తేల్చిచెప్తున్నారు. పేదింటి బీసీ బిడ్డలు విదేశాల్లో మాస్టర్స్, పీజీ, పీహెచ్డీ కోర్సులను అభ్యసించేందుకు వీలుగా గతంలో కేసీఆర్ ప్రభుత్వం జ్యోతిబా పూలే విదేశీ విద్యానిధి పథకాన్ని ప్రవేశపెట్టింది. ప్రతి సంవత్సరం జనవరి (ఫాల్ సీజన్)లో 150 మంది, ఆగస్టు (స్ప్రింగ్ సీజన్)లో 150 మందికి కలిపి మొత్తంగా 300 మందికి రూ.20 లక్షల చొప్పున ఆర్థిక సాయాన్ని అందజేయడంతోపాటు వీసా చార్జీలు, ప్రయాణ ఖర్చుల నిమిత్తం గరిష్ఠంగా రూ.50 వేల చొప్పున అందజేసింది. కాగా, బీసీ ఓవర్సీస్ పథకం కింద గత ఫాల్ సీజన్కే 2,665 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 2,023 మంది బీసీలు, 642 మంది ఈబీసీ కులాలకు చెందిన అభ్యర్థులున్నారు. వారి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ జనవరిలోనే పూర్తయినప్పటికీ స్కాలర్షిప్నకు ఎంపికైన అర్హుల జాబితాను మాత్రం ఇప్పటికీ ప్రకటించలేదు.కుటుంబ వార్షికాదాయం రూ.5 లక్షలకు మించని విద్యార్థులకు విదేశీ విద్యానిధి పథకాన్ని వర్తింపజేస్తున్నారు. అకడమిక్ మార్కులకు 60%, జీమ్యాట్/జీఆర్ఈ 20%, టోఫెల్, ఐఎల్స్, పీటీఈ పరీక్షల్లో వచ్చిన మార్కులకు 20% వెయిటేజీ ఇచ్చి, ఆ మెరిట్ ఆధారంగా విద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తున్నారు. దీంతో ఆయా అర్హతలున్న విద్యార్థులు తమకు తప్పకుండా స్కాలర్షిప్ వస్తుందన్న ధీమాతో విదేశాల్లో విద్యనభ్య సించేందుకు వెళ్లారు. అదే ధీమాతో పలువురు తల్లిదండ్రులు అప్పులు తెచ్చి తమ పిల్లలను విదేశాలకు పంపారు. ఇలా గత ఫాల్ సీజన్కు దరఖాస్తు చేసుకుని విదేశాలకు వెళ్లిన విద్యార్థుల్లో పలువురు ఇప్పటికే 2 సెమిస్టర్లను పూర్తిచేసుకోగా.. మరికొందరికి త్వరలో మూడో సెమిస్టర్ కూడా పూర్తికానున్నది. అయినా ప్రభుత్వం ఇప్పటికీ ఆర్థిక సాయం ప్రకటిం చలేదు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళనకు గురవు తున్నారు. ఈ ఏడాది బడ్జెట్లో రూ.21 కోట్లు కేటాయిం చినప్పటికీ రూ.15 కోట్లను మాత్రమే విడుదల చేసింది. ఆ నిధులతో గతంలో ఎంపికైన లబ్ధిదారులకు మఆర్థిక సాయం అందించేందుకు సైతం సరిపోని పరిస్థితి నెలకొన్నదని అధికార వర్గాలు చెప్తున్నాయి. వాస్తవానికి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తవగానే మెరిట్ జాబితాను రూపొందించి స్టేట్ లెవల్ స్క్రీనింగ్ కమిటీకి పంపాల్సి ఉంటుంది. ఆ కమిటీలోని సంబంధిత విభాగం అధికారులతోపాటు, హయ్యర్, టెక్నికల్ ఎడ్యుకేషన్, జేఎన్టీయూకి చెందిన సభ్యులు అర్హులను ఎంపిక చేయాల్సి ఉంటుంది. కానీ, ప్రస్తుతం ఫాల్ సీజన్కు సంబంధించి మెరిట్ జాబితానే అధికారులు ఇంకా రూపొంది ంచలేదని తెలుస్తున్నది. ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకం మార్గదర్శకాలను మార్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సమాయత్తమైనట్టు అధికారులు వెల్లడించారు. ఏటా 300 మందికి కాకుండా అంతకంటే ఎక్కువ మంది విద్యార్థులకు ఆర్థిక సాయం అందించాలని, విదేశాల్లోని టాప్-500 యూనివర్సిటీల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఈ పథకాన్ని వర్తింపజేయాలని, పన్ను చెల్లింపుదారులను మిన హాయించాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా ఆదేశించినట్టు చెప్తున్నారు. కానీ, అందుకు సంబంధించి ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి మార్గదర్శకాలు విడుదల కాలేదు. ఈ నేపథ్యంలో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తయినప్పటికీ తుదిజాబితాను రూపొందించకుండా అధికారులు తాత్సారం చేస్తున్నట్టు తెలుస్తున్నది.


# 'ముసురు'కున్న వాన..

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. కుండపోత వానలకు తోడు ఎగువనుంచి వస్తున్న వరద కారణంగా వాగులు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి.



భూపాలపల్లి-పెద్దపల్లి, ములుగు- ఛత్తీస్గఢ్ సహా పలుమార్గాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. వరదనీటి తీవ్రతకు కొన్నిచోట్ల రహదారులు కొట్టుకుపోయాయి. మరోవైపు కడెం వాగు నుంచి నీటిని వదలడంతో గోదావరి వరద ప్రవాహ ఉధృతి మరింత పెరిగింది. ప్రాణహితలోనూ వరద పోటెత్తుతున్నది. ఎడతెగని వాన కారణంగా సింగరేణిలోని 20 ఓపెన్కాస్ట్ గనుల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా తెలంగాణ వ్యాప్తంగా మూడు రోజుల నుంచి వర్షాలు విడువకుండా కురుస్తున్నాయి. ఆదివారం కూడా పలు జిల్లాల్లో ఎడతెరిపిలేని కుండపోత వర్షం కురిసింది. ఆయా జిల్లాల్లోని చెరువులు, కుంటలు, చెక్డ్యాంలకు భారీగా వరద నీరు చేరడంతో మత్తళ్లు పోస్తున్నాయి. గ్రామాలు, పట్టణాల్లో వరద ధాటికి అంతర్గత రోడ్లు తెగిపోయి ప్రజల రాకపోకలు నిలిచిపోయాయి. లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరి స్థానికులు ఇబ్బందులు పడ్డారు. పలు గ్రామాల్లో వర్షాలకు ఇండ్లు తడిసి కూలిపోయాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వర్షం దంచికొడుతున్నది. మూడు రోజుల క్రితం మొదలై వదలకుండా కుండపోత పోస్తున్నది. కోనరావుపేట మండలం మామిడిపల్లిలో పాముగారి రమేశ్ పెంకుటిల్లు కూలిపోయింది. మల్లాపూర్ మండల కేంద్రంలో దామెర నరేశ్ ఇల్లు కూలిపోగా తహసీల్దార్ వీర్సింగ్ పరిశీలించారు. మంథని మున్సిపాలిటీ పరిధిలోని బోయినిపేట(తెనుగుగూడెం)లో కుంట సమ్మక్క, సందీప ఇల్లు కూలిపోయింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను ముసురు వాన వీడటం లేదు. కుండపోత వానలతో ప్రాణహిత, గోదావరి నదులకు వరద పోటెత్తుతున్నది. ఓసీపీల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామ పంచాయతీ పరిధిలోని బారెగూడలో రోడ్డు బురదమయం కాగా.. గ్రామస్థులు వరి నాటు వేసి నిరసన తెలిపారు. చింతలమానేపల్లి మండలంలోని దిందా-కేతిని వాగు ఉప్పొంగడంతో దిందా ప్రజలు మూడు రోజులుగా జలదిగ్బంధంలోనే ఉన్నారు. కొండపల్లి గ్రామంలో గొల్లవాగుపై శిథిలావస్థలో ఉన్న లో లేవల్ వంతెనలో కోడె పడి మృతి చెందింది. సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాల్లో ఎడతెరపిలేకుండా వర్షాలు పడుతుండటంతో సింగరేణిలోని 20 ఓసీపీల్లో బొగ్గు ఉత్పత్తి, ప్రైవేట్ కాంట్రాక్టు సంస్థలకు అప్పగించిన మట్టి తవ్వకాలు, రవాణా పూర్తిగా నిలిచిపోయాయి. శ్రీరాంపూర్ ఏరియాలో 5 రోజుల్లో రూ.4.5 కోట్ల నష్టం వాటిల్లినట్టు అధికారులు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు జనజీవనం స్తంభించింది. లో లెవల్ కల్వర్టులపై నుంచి వరదనీరు పెద్ద ఎత్తున ప్రవహిస్తుండటంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గర్మిళ్లపల్లి, ఓడేడుతోపాటు బూర్నపల్లి, కిష్టంపేట మధ్య మానేరు వరద ఉధృతికి తాత్కాలికంగా వేసిన మట్టి రోడ్డు కొట్టుకుపోయింది. పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. భూపాలపల్లి మండలం మోరంచపల్లి సమీపంలో మోరంచ వాగు ఉధృతి రోజురోజుకూ పెరుగుతున్నది. మొదటి ప్రమాద హెచ్చరికను దాటి ప్రవహిస్తున్నదని, వరద ప్రవాహం ఇలాగే కొనసాగితే లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉందని, ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి ఓసీ-2, 3 గనుల్లోకి భారీగా వరదనీరు, మట్టి చేరడంతో ఉపరితల గనులు బురదయమై బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలిగింది. తాడిచర్ల జెన్కో ఆధ్వర్యంలో చేపడుతున్న ఏ ఎమ్మార్ కంపెనీలో బొగ్గు ఉత్పత్తికి ఆంతరాయం ఏర్పడింది. వరంగల్ బల్దియా ప్రధాన కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. రెస్క్యూ బృందాలను సిద్ధం చేశారు. డీఆర్ఎఫ్ బృందాలను అప్రమత్తం చేశారు. వరంగల్ దేశాయిపేటలోని చిన్న వడ్డేపల్లి చెరువు నిండటంతో లోతట్టు ప్రాంతాల్లో కలెక్టర్ సత్యశారద, అధికారులు పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు. పశువులను మేపడానికి పొలాల్లోకి వెళ్లి వర్షానికి తడిసి జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం లెంకలగడ్డ గ్రామానికి చెందిన పంతంగి లస్మయ్య(55) మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. జనగామ జిల్లా వడ్లకొండలో పాతగోడ కూలి గుండె రమ (38) మృతి చెందింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో చెరువులు, వాగులు అలుగులు పోస్తున్నాయి. నిజామాబాద్ జిల్లాలోని మోర్తాడ్, ధర్మోరా మొండివాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. గాండ్లపేట్ శివారులో వరదకాలువ పక్కన పంటలు నీటమునిగాయి. నవీపేట మండలంలోని ఫత్తేనగర్, కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం బోనాల్ తండా, కామారెడ్డి జిల్లా కేంద్రంలోని 47వ వార్డులో ఇండ్లు కూలిపోయాయి. ఉమ్మడి మెదక్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల వ్యాప్తంగా ముసురు కురుస్తున్నది. పినపాక మండలంలో చేపల వేటకు వెళ్లి చెరువులో మునిగి ఓ వ్యక్తి గల్లంతయ్యాడు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో మూడు రోజులుగా కురుస్తున్న ముసురు వర్షానికి ప్రజలు బయటకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారు.

## కేబినెట్ భేటీ తర్వాత మంత్రులతో సీఎం భేటీ.. కీలక ఆదేశాలు




ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది.. పలు కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసింది కేబినెట్.. ఇక, మంత్రి మండలి సమావేశం ముగిసిన తర్వాత మంత్రులతో సమావేశం అయ్యారు సీఎం చంద్రబాబు.. కూటమి ప్రభుత్వం నెల రోజుల పని తీరుపై చర్చించారు.. ప్రభుత్వం పూర్తిగా లోటు బడ్జెట్టులో ఉందని గ్రహించి మసలుకోవాలంటూ మంత్రులకు కీలక సూచనలు చేశారు.. హెచ్‌వోడీలతో సహా శాఖలకు సంబంధించిన అంశాలపై నెల నెల సమీక్షలు చేపట్టాలని మంత్రులకు ఆదేశాలు జారీ చేశారు.. తమ తమ శాఖలకు చెందిన పరిస్థితిని ప్రజలకు వివరించాలని మంత్రులకు సూచించారు.. మంత్రులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని చంద్రబాబు సూచనలు చేశారు.. పార్టీ కార్యాలయంలో మంత్రులు అందుబాటులో ఉండాల్సిందేనని.. మరోసారి స్పష్టం చేశారు చంద్రబాబు.. అధికారాన్ని తలకెక్కించుకోవద్దని మంత్రులకు ఉద్బోధించారు ఏపీ సీఎం.. ఎమ్మెల్యేలతో పంతాలకు పోకుండా.. మంత్రులు సమన్వయంతో వెళ్లాలని ఆదేశాలు జారీ చేశారు చంద్రబాబు.. కేబినెట్ భేటీలో ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు బిల్లుకు ఆమోదం లభించింది.. కొత్త ఇసుక విధానానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. కొత్త ఇసుక పాలసీపై త్వరలో విధి విధానాలను రూపొందించనుంది ఏపీ ప్రభుత్వం.. మరోవైపు.. పౌర సరఫరాల శాఖ రూ. 2 వేల కోట్ల రుణం తీసుకునేందుకు ప్రభుత్వ గ్యారెంటీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది.. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు నిమిత్తం.. ఎన్సీడీసీ నుంచి రూ. 3200 కోట్ల రుణానికి వ్యవసాయ, సహకార కార్పొరేషన్లకు ప్రభుత్వ గ్యారెంటీకి కేబినెట్ పచ్చజెండా ఊపింది.. ఇక, అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై ఏపీ కేబినెట్ సమావేశంలో చర్చ జరగగా.. ఈ నెల 22వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది కేబినెట్.. ఈ నెల 22వ తేదీ నుంచి మూడు రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరిగే ఛాన్స్ ఉంది.. గవర్నర్ ప్రసంగంతో ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి.. కాగా, శ్వేత పత్రాలు ప్రస్తావనను అసెంబ్లీలో తేవాలని నిర్ణయం తీసుకుంది ఏపీ కేబినెట్..

## నామినేటెడ్ పదవులపై
## ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు



నామినేటెడ్ పదవులపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ కోసం కష్టపడిన వారిని మరిచిపోమని చెప్పుకొచ్చారు. కొద్ది రోజులుగా ప్రభుత్వంలో నామినేటెడ్ పోస్టుల పైన కసరత్తు జరుగుతోందన్నారు. ఎన్నికల్లో సీట్లు దక్కని వారితో సహా... మూడు పార్టీల్లో కీలక స్థానాల్లో ఉన్న వారు నామినేటెడ్ పదవుల పైన ఆశలు పెట్టుకున్నారని వారిలో జనసేన నుంచి ఆశావాహులు ఉన్నట్టు తెలిపారు. పదవుల కోసం కాదు ప్రజా సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్తు కోసం కలిసి పోటీ చేశామనే విషయాన్ని జన సైనికులు గుర్తు పెట్టుకోవాలన్నారు. పార్టీ కోసం కష్టపడిన వారిని మర్చిపోమని స్పష్టం చేశారు.. హరిప్రసాద్ కు గుర్తింపు లభించినట్టే అందరికీ గుర్తింపు ఉంటుందన్న పవన్ ఆ విధంగానే నామినేటెడ్ పోస్టులు ఉంటాయని స్పష్టం చేశారు.

## చిన్న దేశాల్లో కన్నా భారత్ కార్మికుల సంపాదన తక్కువ



న్యూఢిల్లీ : చిన్న దేశాలైన పాకిస్థాన్, నైజీరియాల్లోని కార్మికులతో పోలిస్తే భారత్‌లోని కార్మికులు తక్కువ సంపాదిస్తున్నారని కాంగ్రెస్ ప్రతినిధి పవన్ ఖేరా మంగళవారం ధ్వజమెత్తారు. దీంతో దేశ జనాభాలో గణనీయమైన భాగం తక్కువ జీవన ప్రమాణాలతో జీవిస్తోందని మండిపడ్డారు. జిడిపి వృద్ధి పరంగా భారత్‌ను మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుస్తానని ప్రధాని తన కల గురించి చెప్తుంటారని, కానీ వాస్తవికత అందుకు భిన్నంగా ఉందని పవన్ ఖేరా స్పష్టం చేశారు. పాకిస్థాన్, నైజీరియాల కంటే తమ కార్మికులకు తక్కువ వేతనం ఇచ్చే దేశాలలో భారత దేశం ఉందని ఎక్స్‌లో తెలిపారు. తక్కువ వేతనం కలిగిన పదిదేశాల జాబితాను కూడా పోస్ట్ చేశారు. ప్రపంచవ్యాప్తంగా అత్యల్ప వేతనాలు ఉన్న 10 దేశాల జాబితాలో భారత్ అగ్రస్థానంలో ఉందని, కార్మికులు నెలకు సగటున కేవలం 45 డాలర్లు మాత్రమే సంపాదిస్తున్నారని, ఇది దాదాపు రూ.3,500కి సమానమని ఆయన పేర్కొన్నారు. కనీస వేతనం నైజీరియాలో 76 డాలర్లు, ఉజ్బెకిస్థాన్‌లో 80 డాలర్లు, పాకిస్థాన్‌లో 114 డాలర్లు, ఫిలిప్పైన్స్‌లో 128 డాలర్లు, ఇండోనేషియాలో 130 డాలర్లు, వియాత్నంలో 140 డాలర్లు మరియు ఉక్రెయిన్‌లో 177 డాలర్లుగా ఉంది. చిన్న దేశాల్లో కూడా కనీస వేతనం గణనీయంగా అధికంగానే ఉందని, అర్మేనియా 187 డాలర్లు కాగా, కజక్‌స్థాన్ 188 డాలర్లుగా ఉన్నట్లు తెలిపారు.

## పెద్దిరెడ్డి అడ్డాలో 900 ఎకరాల భూములు స్వాహా
## మ్యాటర్ లాగిన సీఎం చంద్రబాబు



ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో జరిగిన అక్రమాలపై సీఎం చంద్రబాబు నాయుడు ఫోకస్ పెట్టారని తెలిసింది. అమరావతిలోని సచివాలయంలో సోమవారం సీఎం చంద్రబాబు విడుదల చేసిన శ్వేతపత్రంలో ఆయన పరోక్షంగా మాజీ మంత్రి, పుంగనూరు వైసీపీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డిని ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చెయ్యడం ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యింది. పుంగనూరు మండలంలోనే ఏకంగా 982 ఎకరాల అనాధీనం భూమిని రాచమార్గంలో వైసీపీ నాయకులకు రాసిచ్చేశారని, ఆ విషయంలో పూర్తి సమాచారం సేకరిస్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు చెప్పడం కలకలం రేపుతోంది. పుంగనూరు మండలంలోని రాగానిపల్లెలోనే ఈ మొత్తం ఈ 982 ఎకరాల ఆక్రమణ తతంగం జరిగిందని వెలుగు చూసింది, చిత్తూరు జిల్లాకు చెందిన ఓ పెద్దాయన ఈ తంతంగం నడిపించారని చంద్రబాబు నాయుడు పరోక్షంగా పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి మీద విరుచుకుపడ్డారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వైసీపీ పాలనలో జరిగిన అక్రమ మైనింగ్ పై విచారణ జరుగుతున్న సమయంలోనే సీఎం చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలు ప్రధాన్యత సంచరించుకుంది. పుంగనూరు మండలంలో స్వాహా చేసిన భూముల విలువ సుమారు రూ. 100 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. ఇదే సమయంలో అక్రమ మైనింగ్ కు సంబంధించి పూర్తి సమాచారం బయటకు లాగుగతున్నారని వెలుగు చూసింది. పుంగనూరు నియోజక వర్గంలో ప్రభుత్వం, ప్రైవేటు భూముల ఆక్రమణలపై విచారణ జరిపించాలని ప్రజలు మనవి చేస్తున్నారని, ఆ ధిశగా అధికారులు సమాచారం సేకరించి పూర్తి వివరాలు ఆరా తీస్తున్నారని సీఎం చంద్రబాబు పరోక్షంగా చెప్పారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వైసీపీ నాయకులు చెప్పినట్టు విననని మైనింగ్ యజమానులను బెదిరించారని, అప్పటికీ వాళ్లు లొంగకపోవడంతో సుమారు రూ. 250 కోట్లు జరిమానా విధించారని చంద్రబాబు ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం జరిమానా విధించిన వారిలో ఒక్కరైనా వైసీపీ నాయకుడు ఉన్నారా అని చెప్పాని టీడీపీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. మదనపల్లె నియోజక వర్గంతో పాటు తన సొంత నియోజక వర్గంలోని శాంతిపురం మండంలోని అక్రమ క్వారీలను పరిశీలించడానికి తనకు కూడా అప్పట్లో అవకాశం ఇవ్వలేదని, గత వైసీపీ పాలన మొత్తం అవినీతి మయం అయ్యిందని సీఎం చంద్రబాబు ఆరోపించారు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత మాజీ మంత్రి పెద్దిరెడ్డి అడ్డా అయిన సోమల మండంలో సుమారు 70 ఎకరాల అటవి భూములను వైసీపీ నాయకులు అక్రమించుకున్నారని, అందులోని కొన్ని ఎకరాల్లో మామిడి చెట్టు నాటుకున్నారని చంద్రబాబు ఆరోపిస్తున్నారు. మేము నీతికి, నిజాయితీకి మారు పేరు అని చెప్పుకునే జగన్ కాని, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డికి ఈ విషయాలు తెలీవా అని చంద్రబాబు ప్రశ్నించారు. పుంగనూరు అసెంబ్లీ నియోజక వర్గంలో గత ఐదు సంవత్సరాల్లో జరిగిన అక్రమ మైనింగ్, ఇసుక దందా, భూ ఆక్రమణలపై సమగ్ర దర్యాప్తు జరిపి నివేదిక సమర్పించాలని ఇప్పటికే సంబంధిత అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారని, పూర్తి సమాచారం చేతికి వచ్చే వరకు సైలెంట్ టా ఉండాలని సీఎం బావించారని తెలిసింది.

# తెలంగాణలో ఫిరాయింపుల చట్టం అమలవ్వదా




ప్రజాస్వామ్యంలో ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా వివిధ స్థాయిలో ప్రజా ప్రతినిధులను ఎన్నుకుంటారు. రాజకీయ పార్టీల ద్వారానే ఎన్నికల ప్రక్రియ, ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం సాధ్యమవుతుంది. ఒక రాజకీయ పక్షం తరఫున ఎన్నికైన శాసన సభ్యులు అధికారం కోసం రాజకీయ విలువలు పాటించకుండా అవకాశవాదంతో పార్టీలను తరచుగా మారడం ఫిరాయించడం వల్ల రాజకీయ అస్థిరత్వం, ప్రజాభిప్రాయం వమ్ము కావడం జరుగుతుంది. దీనిని అరికట్టేందుకు కేంద్ర రాష్ట్ర స్థాయిలో అనేక ప్రయత్నాలు జరిగాయి.

### అధికారంలో ఉన్న పార్టీలోకి..

2014లో నాటి టీఆర్ఎస్ ప్రభుత్వం.. కాంగ్రెస్ పార్టీ, బీఎస్పీ, టీడీపీ పార్టీల నుంచి ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకుని పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించింది. నాటి ఆ పార్టీల పరిస్థితే నేటి బీఆర్ఎస్ పార్టీకి ఎదురైంది. 2023 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో 119 నియోజక వర్గాలలో కాంగ్రెస్ 65 స్థానాలు, బీఆర్ఎస్ 39 స్థానాల్లో గెలవగా కంటోన్మెంట్ స్థానం ఖాళీ అవ్వడంతో ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది. జూన్- జూలై మాసంలో మొత్తం 9 మంది ఎమ్మెల్యేలు ఆరుగురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో బీఆర్ఎస్ పార్టీ ఫిరాయించిన వారిపై స్పీకర్‌కు ఫిర్యాదు చేయడంతో పాటు హైకోర్టును ఆశ్రయించినది. అయితే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారిలో ఎమ్మెల్యేలే కాక ఎమ్మెల్సీలు ఆరుగురు ఉన్నారు. ఇలా బీఆర్ఎస్ నాయకులందరూ కాంగ్రెస్ అధికారంలో ఉండటంతో ఆ పార్టీలో ఉండాలని ఆర్థికపరమైన పనుల కొరకు, ఆస్తుల రక్షణ, వివిధ కారణాలతో తమ కింది స్థాయి కార్యకర్తల అభిప్రాయం సేకరించకుండానే పార్టీ మారుతున్నట్లు తెలుస్తోంది.

### పార్టీ ఫిరాయింపుల చట్టం

1967వ సంవత్సరంలో నాలుగవ లోకసభలో పెండేకంటి వెంకటసుబ్బయ్య మొట్టమొదటిసారిగా పార్టీ ఫిరాయింపుల చట్టంపై ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు. 1985వ సంవత్సరంలో 52వ రాజ్యాంగ సవరణ ద్వారా పార్టీ ఫిరాయింపుల చట్టం రూపొందించడం జరిగింది. దీనిని 10వ షెడ్యూల్లో చేర్చారు. 2003వ సంవత్సరంలో 91వ రాజ్యాంగ సవరణ ద్వారా కొన్ని సవరణలతో 2004 నుండి ఈ చట్టం అమలులోకి వచ్చింది. పార్టీ ఫిరాయింపుల చట్టం ప్రకారం ఒక రాజకీయ పార్టీలో మొత్తం శాసన సభ్యులలో 2/3వ వంతు సభ్యులు వేరుపడి మరొక పార్టీలోనికి చేరినా, స్వతంత్రంగా వేరొక రాజకీయ పార్టీని ఏర్పాటు చేసుకున్నా.. అలాంటి వారికి ఈ చట్టంలోని అనర్హతలు వర్తించవు. అయితే, లోక్‌సభ స్పీకర్, డిప్యూటీ స్పీకర్, రాజ్యసభ డిప్యూటీ స్పీకరు, రాష్ట్ర విధానసభ స్పీకర్ డిప్యూటీ స్పీకర్, విధాన పరిషత్ చైర్మన్, వైస్ చైర్మన్లు తమ పదవికి రాజీనామా చేసినా లేదా పదవీకాలం ముగిసిన తరువాత వేరొక పార్టీలోకి చేరినప్పటికీ వారి సభ్యత్వం రద్దు కాదు. ఈ ఫిరాయింపులను ఫ్లోర్ క్రాసింగ్, కార్పెట్ క్రాసింగ్, పార్టీ హాపింగ్, వాకా జంపింగ్ అని కూడా అంటారు.

### ఈ చట్టంలోని లోపాలు, ప్రయోజనాలు..

ఈ చట్టం ద్వారా రాజకీయ సుస్థిరత సాధించవచ్చు, అవకాశవాద, అధికారిక పూరిత రాజకీయాలను అరికట్టవచ్చును. రాజకీయ పార్టీలలో అవినీతి అనైతిక ప్రవర్తనలను దీని ద్వారా నిరోధించవచ్చు. లోపాల విషయానికి వస్తే ఈ చట్టం సభ్యుల స్వేచ్ఛ, భావవ్యక్తీకరణ, నిరసన హక్కును హరిస్తుంది. సభాధ్యక్షుల నిర్ణయం రాజకీయ పక్షపాతంతో కూడుకొని ఉండవచ్చు. మూకుమ్మడి ఫిరాయింపులను ప్రోత్సహిస్తుంది. సభాధ్యక్షులు పార్టీ ఫిరాయింపులపై ఫిర్యాదులు వచ్చినప్పుడు తమ నిర్ణయాన్ని వెలువడకుండా మితిమీరిన కాలయాపన చేస్తున్నారు. కోర్టు తీర్పు కేశం మేఘ చంద్ర సింగ్, సచిన్ పైలెట్ కేసు 2020 పార్టీ ఫిరాయింపుల చట్టంలో సభాధ్యక్షులు పార్టీ ఫిరాయింపు అనర్హత ఫిర్యాదులపై మూడు నెలల్లో తమ తీర్పు చెప్పాలని, నిర్ణయించి అధికారాన్ని సభాధ్యక్షులు కాకుండా స్వతంత్ర ట్రిబ్యునల్‌కి బదిలీ చేయాలని సుప్రీంకోర్టు ఈ తీర్పు ద్వారా వెల్లడించింది. అయితే తెలంగాణలో నేడు విచ్చలవిడిగా జరుగుతున్న ఫిరాయింపుల పర్వాన్ని అడ్డుకునే శక్తి ఫిరాయింపుల చట్టానికి ఉందా అనేది పెద్ద ప్రశ్న.

# ముసుగు మనుషులు



'సుగుణం మేలిముసుగు, దుర్గుణం దొంగముసుగు' అన్నాడు ఫ్రెంచ్ రచయిత, రాజనీతిజ్ఞుడు విక్టర్ హ్యూగో. 'కరోనా' కాలంలో మనుషులందరికీ ముసుగులు అనివార్యంగా మారాయి. మహమ్మారి కాలంలో మూతిని, ముక్కును కప్పి ఉంచే ముసుగులు లేకుంటే మాయదారి మహమ్మారి రోగం మరెందరిని మట్టుబెట్టేదో! ముసుగులు పలు రకాలు. అన్నింటినీ ఒకే గాటన కట్టేయలేం. పిడుక్కీ బియ్యానికీ ఒకటే మంత్రం కుదరదు కదా! అనివార్యంగా ధరించే ముసుగులు కొన్ని, మతాచారాల కారణంగా ధరించే ముసుగులు ఇంకొన్ని- ఇవి ప్రమాదకరమైన ముసుగులు కాదు. ఇలాంటి ముసుగుల చాటున ఉన్న మనుషులను గుర్తించడమూ అంత కష్టం కాదు. అయితే, వచ్చే చిక్కంతా దేవతా వస్త్రాల్లాంటి ముసుగులతో మన మధ్య తిరుగుతుండే మనుషులతోనే! కనిపించని ముసుగులు ధరించే మనుషుల బతుకుల్లో లెక్కలేనన్ని లొసుగులు ఉంటాయి. వాటిని దాచుకోవడానికే ముఖాలకు దేవతావస్త్రాల ముసుగులను ధరిస్తుంటారు. అలాంటివారు మన మధ్య ఉంటూ, మనతోనే సంచరిస్తుంటారు. మనం పనిచేసే కార్యాలయాల్లో, మనం నివసించే కాలనీల్లో ఉంటారు. ముసుగులకు చిరునవ్వులు అతికించుకుని మనల్ని పలకరిస్తుంటారు కూడా! వాళ్లను ముసుగులతో తప్ప ముఖాలతో గుర్తుపట్టలేని పరిస్థితికి చేరుకుం టాం. వాళ్ల అసలు ముఖాలను పోల్చుకునే సరికి కనిపించని ఊబిలో కూరుకుపోయి ఉంటాం. గాంభీర్యం చాలా గొప్పగా ఉంటుంది గాని, చాలా సందర్భాల్లో అది పిరికిపందలు ధరించే ముసుగు. అలాగే, పలు సందర్భాల్లో భూతదయా ప్రదర్శనలు క్రౌర్యానికి ముసుగుబీ బహిరంగ వితరణ విన్యాసాలు లుబ్ధబుద్ధులకు ముసుగుబీ నిరంతర నీతి ప్రవచనాలు అలవిమాలిన అవినీతి పనులకు ముసుగుబీ సర్వసంగ పరిత్యాగ వేషాలు సంపన్న వైభోగాలకు ముసుగు- ఇలా చెప్పుకుంటూ పోతే ముసుగుల జాబితా కొండవీటి చేంతాడు కంటే పొడవుగా తయారవుతుంది. 'ఒక్క బంగారు ముసుగు అన్ని వైకల్యాలనూ కప్పిపుచ్చుతుంది' అన్నాడు ఇంగ్లిష్ నాటక రచయిత థామస్ డెకర్. బంగారు ముసుగులు తొడుక్కోవడం అందరికీ సాధ్యమయ్యే పని కాదు. అందుకని తెలివిమంతులు దేవతా వస్త్రాల ముసుగులలో తమ తమ లొసుగులను కప్పిపుచ్చుకుంటూ, నిక్షేపంగా సమాజంలో పెద్దమనుషులుగా చలామణీ అయిపోతుంటారు. ఇలాంటి పెద్దమనుషుల అసలు ముఖాలేవో గుర్తించడం దుస్సాధ్యం. ముసుగుల మాటునున్న ముఖాలను గుర్తించేలోపే అమాయకులు కాటుకు గురైపోతారు. సాధారణంగా ముసుగులు నాటకాది ప్రదర్శనల వేషధారణలో భాగంగా ఉంటాయి. ఇటీవలి కాలంలో ముసుగులూ వేషాలూ దైనందిన జీవితంలో నిత్యకృత్యాలుగా మారిపోయాయి. అతి వినయం ధూర్త లక్షణానికి ముసుగు. 'వదనం పద్మదళాకారం వచశ్చందన శీతలం/ హృదయం కర్తరీ తుల్యం, అతి వినయం ధూర్త లక్షణం' అని మనకో సుభాషిత శ్లోకం ఉంది. అలాగే, 'జటిలో ముండీ లుంఛిత కేశః/ కాషాయాంబర బహుకృత వేష/ పశ్యన్నిపిచ న పశ్యతి మూఢో/ ఉదర నిమిత్తం బహుకృత వేషం' అన్నాడు ఆదిశంకరుడు. పైన ఉదహరించిన సుభాషిత శ్లోకాన్ని, ఆదిశంకరుడి శ్లోకాన్ని గమనిస్తే, ముసుగులూ వేషాలూ ఆనాటి నుంచే ఉన్నట్లు అర్థమవుతుంది. కాకుంటే, అప్పటివి సత్తెకాలపు ముసుగులు. అతి తెలివిని ప్రదర్శించబోయిన అమాయకపు వేషాలు. ప్రధానంగా వాటి ప్రయోజనం ఉదర నిమిత్తానికే పరిమితమై ఉండేది. కేవలం ఉదర నిమిత్తం వేసుకునే ముసుగులూ వేషాల వల్ల ఎంతో కొంత వినోదమే తప్ప సమాజానికి పెద్దగా చేటు ఏమీ ఉండదు. అయినా, ఆనాటి సమాజంలోని ప్రాజ్ఞులు ముసుగులనూ, వేషాలనూ నిరసించేవారు. అలాంటివారి నిరసనల వల్ల ముసుగులూ వేషాలూ శ్రుతి మించకుండా ఉండేవి. అప్పట్లో ముసుగులకూ వేషాలకూ పెద్దగా ప్రచారం ఉండేది కాదు. అంతగా జనాదరణ ఉండేది కాదు. సినిమాలు వచ్చాక చిత్రవిచిత్ర వేషాలకు ప్రచారమూ పెరిగింది. నాటకాలు, సినిమాలు మాత్రమే వినోద సాధనాలుగా ఉన్న కాలంలో నటీనటులు మాత్రమే పాత్రోచిత వేషాలు వేసేవారు. సమాజంలో పెద్దమనుషుల ముసుగులో ఉండే వేషధారులు అక్కడక్కడా మాత్రమే ఉండేవారు. ఇక స్మార్ట్‌ఫోన్లు చేతిలోకి వచ్చాక మనుషులంతా వేషధారులుగా మారిపోయిన పరిస్థితి దాపురించింది. కృత్రిమ మేధ తోడయ్యాక మనుషుల అసలు ముఖాలను పోల్చుకోవడమే కష్టమయ్యే పరిస్థితి వాటిల్లింది. ఇప్పుడు నటీనటులే కాదు, వారికి పోటీగా దేశాధినేతలు కూడా యథాశక్తిగా దేవతావస్త్రాల ముసుగులను తొడుక్కుని, రకరకాల వేషాలతో నవరసాభినయ చాతుర్యంతో జనాలను విస్మయంలో ముంచెత్తుతున్నారు. 'స్మార్ట్' వేషాల సంగతి ఒక ఎత్తయితే, ఇప్పుడు చైనాలో సిలికాన్ ముసుగులు అందుబాటులోకి వచ్చాయి. ఇవి అలాంటిలాంటివి కావు, అల్ట్రా రియలిస్టిక్ ముసుగులు. ఒక నలభయ్యేళ్ల వ్యక్తి ఒక వృద్ధుడి ముఖాన్ని పోలిన సిలికాన్ ముసుగు వేసుకుని నేరాలకు పాల్పడిన సంగతి బయటపడటంతో కలకలం మొదలైంది. సిలికాన్ ముసుగుల చట్టబద్ధతపై కూడా చర్చ మొదలైంది. అయినా, ఎంత సిలికాన్ ముసుగులైతే మాత్రం అవేమైనా దేవతా వస్త్రాల ముసుగులా? అసలు ముఖాలను ఎంతకాలం దాచగలవు పాపం?!

# మంకీ ట్రాప్ గురించి విన్నారా..
# తెలియకుండానే అందరూ..!



మంకీ ట్రాప్ ఏంటీ అనుకోకండి. ఎందుకుంటే తెలియకుండానే మన అందరం ఈ ట్రాప్‌లో పడిపోతున్నాం. చేజేతులారా జీవితాలని నాశనం చేసుకుంటున్నాం. నిజానికి మన పెద్దవాళ్లు కొన్నింటిని వదిలేసేందుకు ఇష్టపడితేనే హాయిగా ఉండగలం అని చెబుతుంటారు. కానీ మనం వదలం. పట్టుకుని కూర్చొంటాం. జరగాల్సిన నష్టం జరిగేటప్పటికే మనం ఉండం. ఇలా ఈ భూమ్మీద ఎందరో ఈ విధంగానే ప్రవర్తిస్తున్నారు. అసలు ఏంటీ ట్రాప్..? అంతలా మనం ఆ ట్రాప్‌లో ఎలా పడతామంటే.. రెండు రోజుల క్రితం పేపర్లో వచ్చిన వార్త పరిశీలిస్తే..భాగ్యనగరంలో ఒక బిక్షగాడు మృతి.. పోస్టుమార్టం లో తేలింది ఏమిటంటే, అతనుకు 14 రోజుల నుంచి భోజనం లేదు... అంటే ఆకలి మరణం. ఇది కూడా పెద్ద సంచలన వార్త ఏమి కాదు, కానీ ఈ వార్తలోని కొసమెరుపు ఏమిటంటే బిక్షగాడి సంచిలో అక్షరాల మొత్తం 1లక్ష 34 వేల రూపాయలు దొరికాయి. న్యూస్ హెడ్డింగ్ కూడా ఇదేను. "బిచ్చగాడి దగ్గర భారీ మొత్తం". ఇక్కడ... విషయం ఏమిటంటే అంత డబ్బు ఉంచుకున్న బిక్షగాడు ఒక పూట ఆహారం ఎందుకు తీసుకోలేకపోయాడు? అదీ తన ప్రాణం పోతున్నా.. 14 రోజుల నుంచి ఆకలితో ఉన్నాడు.. తప్ప డబ్బు ఎందుకు ఖర్చు పెట్టలేకపోయాడు? ఏమిటి ఈ మనస్తత్వం ? ఇటువంటి దౌర్భల్యం మనందరిలో కూడా ఉంటుందా? అంటే.. అవుననే చెబుతుంది మానసిక శాస్త్రం.

### మంకీ ట్రాప్ అంటే..

దీన్నే "మంకీ ట్రాప్" అంటారు. ఇది ఎక్కువగా ఆఫ్రికాలోని ఒక తెగ వారు ఉపయోగిస్తారు. వాళ్లు కోతులను వేటాడటానికి చెట్టు తొర్రలో కానీ, పుట్టలో కానీ, ఇవి కాకపోతే ఎండు కొబ్బరికాయలో ... ఖచ్చితంగా కోతి చేయపట్టే అంత రంధ్రం చేస్తారు. ఈ రంధ్రం ప్రత్యేకత ఏమిటంటే ఇది కోతి చేయి పట్టే అంత పెద్దది గా మరియు.. కోతి పిడికిలి బయటికి రానంత చిన్నదిగా ఉంటుంది.. ఇక ఈ రంధ్రంలో కోతి కి కావలసిన అరటికాయనో వేరుశనగ గింజలనో పోసి ఉంచుతారు. దీనికి ఆశ పడిన కోతి రంధ్రములో చేయి పేట్టి వాటిని పట్టుకుంటుంది. కానీ పిడికిలిని మాత్రం బయటికి తీయలేక పోతుంది. సరిగ్గా ఇదే సమయంలో ఆ తెగ వారు ఆ కోతిని పట్టుకుంటారు. గమ్మత్తుగా మనుషులు తనను సమీపిస్తున్న... ప్రమాదం పొంచి ఉన్న.. కోతి మాత్రం ఆ పిడికిల్ని తెరవలేకపోతుంది. తాను పట్టుకొన్నది వదలలేక పోతుంది. చివరికి దొరికిపోతుంది. దీన్నే సింపుల్ గా మంకీ ట్రాప్ అంటాము. నిజంగా మనకు ప్రమాదమని.. నష్టమని తెలిసినప్పటికినీ కొన్నిటిని మనం వదులుకోలేకపోతే..? అయితే ఇటువంటి మంకీ ట్రాప్‌లో మనం ఉన్నట్లే.. కష్టపడి సంపాదించుకున్న డబ్బులను దాచిపెట్టుకొని ..ఆసుపత్రికి వెళ్ళటానికి కూడా మనసు రాక.. తనువు చాలించిన వారు చాలా మందే సమాజంలో ఉన్నారు. డబ్బు నిజంగా మనిషిని అంతగా కట్టి పడేస్తుందా?? అంటే..డబ్బు కాదుకాని మన తత్వం మనల్ని ట్రాప్‌లో పడేస్తుంది. నిశితంగా పరిశీలిస్తే మన నష్టాన్ని మనం అంత తొందరగా వదులుకోలేము అనిపిస్తుంది..... చచ్చిన బిచ్చగాడిని చూసి నవ్వుకునే మనము .. మనకు తెలియకుండానే మనం కూడా అదే ట్రాప్ లో ఉన్నామనే విషయం గ్రహించకపోవడం విశేషం. ఎప్పుడో తెగిపోయిన ఒక బంధాన్ని పట్టుకొని ఇప్పటికి ఏడుస్తున్న వాళ్ళము ఎంతమంది లేం? ఒక్క మాట పంతానికి పోయి ఇంకెన్నో బంధాలను దూరం చేసుకుని ఒంటరిగా మిగిలిపోయిన వాళ్లు మనలో లేరా? వ్యాపార లాభాలు అంటూనో, పేరు ప్రతిష్ఠలంటూనో వృత్తికి అంకితం అయిపోయి తన కుటుంబాన్ని పిల్లల్ని నిర్లక్ష్యం చేసిన పెద్దలు ఉన్నారు. అందుకే చిన్న మోతాదులో కానీ, పెద్ద మోతాదులో కానీ మనం కూడా ఇటువంటి ట్రాప్‌లో ఏమైనా ఉన్నామేమో? చెక్ చేసుకోవాలి. అది బంధం కావచ్చు, డబ్బు కావచ్చు, కీర్తి కావచ్చు.. మనల్ని పట్టేసి ఉంచుతుందేమో గమనించుకోవాలి. అవసరానికి దాన్ని వదులుకోగలమో లేదో చూసుకోవాలి. అప్పుడే మనము ఈ ట్రాప్ నుంచి బయటపడగలం. ఉదాహారణకు..

**మనల్ని ఏడిపించే జ్ఞాపకాలు...**
**నో చెప్పలేని మోహమాటలు...**
**తిరిగి అడగలేని అప్పులు...**
**దండిచలేని ప్రేమలు...**
**ఊపిరి సలపనివ్వని పనులు...**
**ఒత్తిడి పెంచే కోరికలు....**
**ఆరోగ్యాన్ని హరించే సంపాదనలు...**
**పేరు కోసం తీసే పరుగులు....**
**అన్నీ మంకీ ట్రాప్ లే!!**

అందుకే కొన్నిటిని వదిలేయడం అలవాటు చేసుకుందాం...... మరింత మనశ్శాంతిగా...ప్రశాంతముగా" ఉండేందుకు ప్రయత్నించండి అని చెబుతున్నారు మనస్తత్వ నిపుణులు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com